జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన దినపత్రికలో

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373



సంపుటి 7 సంచిక 225 | హైదరాబాద్, అక్టోబరు 26 గురువారం 2023 | 8 పేజిలు | వెల : 5.00


## అసంతృప్తుల బుజ్జగింపులు..

# ఆపరేషన్ గులాబీ కంటిన్యూ..

### అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్



హైదరాబాద్, అక్టోబరు 25: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మరింత జోష్ పెంచింది. ఓ వైపు అసంతృప్తులను బుజ్జగిస్తూనే మరోవైపు ఆపరేషన్ గులాబీ కంటిన్యూ చేస్తోంది. చాలా కాలం పెండింగ్‌లో ఉన్న బీఆర్ఎస్ నర్సాపూర్ సీటుపై ఉత్కంఠ వీడింది. నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డిని సిఎం కేసీఆర్ ప్రకటించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఆమెకు బీఫామ్ అందచేశారు. ఇక మదన్‌రెడ్డికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ చేతికి రాష్ట్రం ఇస్తే ఆగమవుతుందన్నారు. కర్నాటకలో అప్పుడే కరెంట్ కష్టాలు మొదలయ్యాయని, ఆ గోస మనకు అవసరమా..? అని ప్రశ్నించారు కేటీఆర్. పెద్దపల్లికి చెందిన కాంగ్రెస్ నేతలు సత్యనారాయణరెడ్డి, రామ్మూర్తి తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కేటీఆర్..గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు అటు సంగారెడ్డిలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి హరీశ్‌రావు పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. కాంగ్రెస్–బీజేపీ మధ్య రహస్య ఒప్పందం రాజగోపాల్ చేరికతో నిజమైందని విమర్శించారు హరీశ్‌రావు. అటు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గులాబీ బాస్ కేసీఆర్ దూసుకుపోతున్నారు. హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా గురువారం నుంచి రెండో విడత సుడిగాలి పర్యటనలకు సిద్ధమయ్యారు. ఒక రోజులో 2 లేదా.. 3సభలకు కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రజా ఆశీర్వాద సభల మారిన షెడ్యూల్ ప్రకారం 26న అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో నిర్వహించే సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. 27వ తేదీన పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటలో జరిగేసభలకు హాజరవుతారు. ఎన్నికల ప్రచారంలో చిన్న విరామం తర్వాత, కేసీఆర్ తన రెండవ దశ ఎన్నికల ప్రచారాన్ని అక్టోబర్ 26న అచ్చంపేట నుండి వనపర్తి, మునుగోడు నుంచి ప్రారంభించనున్నారు.

(మిగతా 2లో..)

## తెలంగాణలో కలిసి పోటీ చేయనున్న బీజేపీ-జనసేన..!

### కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పవన్ కల్యాణ్ చర్చలు..



ఢిల్లీ, అక్టోబరు 25: తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ–జనసేన కలిసి పోటీ చేసేందుకు రంగం సిద్ధమైంది. ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనేదానిపై రెండు పార్టీల అగ్రనేతలు సమావేశమయ్యారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉన్న బీజేపీ, జనసేన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ దగ్గరయ్యాయి. కలిసి పోటీ చేయాలని రెండు పార్టీలు నిర్ణయించుకున్నాయి. పొత్తుకు తుది రూపు ఇచ్చేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. చర్చల్లో పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ వచ్చిన పవన్ కల్యాణ్ వెంట తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జనసేన PAC చైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. జనసేన ఎన్డీఎలో భాగస్వామి కాబట్టి ఆ పార్టీతో చర్చలు జరుపుతున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

**కనీసం 20 స్థానాల్లో పోటీ చేసేందుకు జనసేన ఆసక్తి**

కనీసం 32 స్థానాల్లో పోటీ చేయాలన్నది తెలంగాణ జనసేన ఆకాంక్ష. కాని, ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 20 స్థానాలు తమకు కేటాయించాలని ఆ పార్టీ బీజేపీని కోరుతోంది. ఈ మేరకు తమ ప్రతిపాదనను బీజేపీ పెద్దల ముందు బీజేపీ ఉంచినట్టు తెలుస్తోంది.

**నవంబర్ ఒకటి తర్వాత బీజేపీ రెండో జాబితా**

నవంబర్ ఒకటిన జరిగే CEC సమావేశం తర్వాత తెలంగాణకు సంబంధించి రెండో జాబితాను బీజేపీ విడదల చేయనుంది. అన్ని స్థానాలకు అభ్యర్థుల పేర్లను తాము కమిటీ ముందుంచుతామని, అందులో ఎన్ని పేర్లకు కమిటీ ఆమోదం తెలుపుతుందో చూడాలని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఖమ్మం వార్..

### నిన్నటి దాక ఓ లెక్క.. ఇప్పుడు అంతకు మించి హైవోల్టేజ్



ఖమ్మం: ఖమ్మం వార్.. సవాళు బరాబర్.. నిన్నటి దాక ఓ లెక్క..ఇప్పుడు అంతకు మించి హైవోల్టేజీ పాలిటిక్స్. నాడు ముగ్గురు మిత్రులు.. పువ్వాడ.. తుమ్మల..పొంగులేటి అధికార బీఆర్ఎస్‌లో ఉన్నారు. నేడు రాజకీయ ప్రత్యర్థులుగా మారారు. పోటీ చేసిన చోటుపైనే కాదు టోటల్‌గా పదికి పది సీట్లపై ముగ్గురు గురి పెట్టారు. మరి దస్ కా దమ్ ఎవరిది? అన్నది తేలాల్సి ఉంది. రాజకీయాలందు.. ఖమ్మం రాజకీయాలు వేరయా..!!! అవును.. తెలంగాణ రాజకీయాలంతా ఒక ఎత్తైతే.. ఒక్క ఖమ్మం జిల్లా రాజకీయాలు మరో ఎత్తు..!! రసవత్తర రాజకీయాలకు గుమ్మం..ఖమ్మం. మొన్నటి దాక కారులో షికారుచేసిన ముగ్గురు నేతలు..ఇప్పుడు రాజకీయ ప్రత్యర్థులు. నిన్నటి దాక పొంగులేటి– పువ్వాడ మధ్య మాటలయుద్ధం. తుమ్మల సీన్‌లోకి వచ్చాక ఖమ్మం రాజకీయాలే కాదు.. ఆయన డైలాగులూ మరో లెవల్. ఖమ్మం అడ్డాగా ఖాకీలను టార్గెట్ చేస్తూ డైనమైట్ లాంటి డైలాగు పేల్చారు తుమ్మల. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో తుమ్మల నాగేశ్వరావు, భట్టి సహా ఇతర నేతలు ప్రచారం నిర్వహించారు. కొందరు అక్రమ కేసుల వ్యవహారం వాళ్ల ముందు పెట్టడంతో తుమ్మల కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షమాపణ చెప్పకుండా, కేసులు కొట్టేయకుండా ఏ ఒక్క పోలీస్‌ను బదిలీ కూడా చేసేది లేదని వార్నింగ్ ఇచ్చారు తమ్మల. అంతే బీఆర్ఎస్ నుంచి ఖండన బాణం దూసుకు రానే వచ్చింది. తుమ్మల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు పువ్వాడ అజయ్. (మిగతా 2లో..)

## కర్ణాటక గోస తెలంగాణకు అవసరమా..?

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటే దిక్కు : మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : కరెంట్ విషయంలో కర్ణాటక గోస తెలంగాణకు అవసరమా..? కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటే దిక్కు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, రామ్మూర్తి తమ మద్దతుదారులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిద్దరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సొంతింటికి తిరిగి వచ్చిన సత్యనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు. కాంగ్రెస్ పార్టీ ఎవర్నీ ఓన్ చేసుకోలేదు. అందరు నాయకులను దూరం చేసుకుంది. బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల పార్టీ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సమస్యలన్నీ తొలగిపోతాయి. ఎస్సారెస్పీకి పునరుజ్జీవం పోసిన ప్రాజెక్టు కాళేశ్వరం. ఇవాళ వరద కాలువ సజీవంగా మారిందంటే కాళేశ్వరం వల్లనే. పెద్దపల్లి నియోజకవర్గం కూడా సస్యశ్యామలంగా మారింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్కడ చూసిన పచ్చగా మారిందని కేటీఆర్ స్పష్టం చేశారు. 50 ఏండ్లుగా ఏమీ చేయలేని కాంగ్రెస్ మళ్లీ ఒక్క ఛాన్స్ అంటోంది అని కేటీఆర్ మండిపడ్డారు. కర్ణాటకలో కరెంట్ రైతులు అరిగోస పడుతున్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి తప్పు చేశామని కర్ణాటక ప్రజలు చెంపలేసుకుంటున్నారు. మొసళ్లను తీసుకెళ్ళి సబ్ స్టేషన్‌లో వదిలిపెట్టారు అక్కడి రైతులు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని రేవంత్ రెడ్డి అంటున్నాడు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే 3 గంటల కరెంటే దిక్కు. రాష్ట్రంలో నీళ్లు, విద్యుత్ సమస్యను పరిష్కరించుకున్నాం. కాబట్టి ప్రజలు ఆలోచించి ఓటేయాలి. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ అమలు చేస్తాం. కేసీఆర్ భరోసా పేరిట కొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గుజరాత్‌లో కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఓవర్ బ్రిడ్జి..



గుజరాత్: గుజరాత్‌లో నిర్మాణంలో ఉన్న ఓ బ్రిడ్జ్ అకస్మాత్తుగా పెద్ద శబ్దంతో కుప్పకూలింది. బనస్కాంతా జిల్లాలోని పాలన్‌పూర్ సిటీలో ఈ దుర్ఘటన జరిగింది. ఓవర్‌బ్రిడ్జిలోని కొంత భాగం రోడ్డుపైనా మరికొంత రైలు పట్టాల వద్ద కిందపడటంతో హాహాకారాలు చెలరేగాయి. భారీ సంఖ్యలో జనం ఆ ప్రాంతానికి తరలివచ్చారు. కూలిన బ్రిడ్జి స్లాబ్ కింద ఓ ట్రాక్టర్‌తో పాటు ఓ రిక్షా నుజ్జునుజ్జయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. అయితే ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సంఘటనా స్థలికి చేరుకున్న రైల్వే సిబ్బంది, పోలీసు అధికారులు ప్రమాదం ఎలా జరిగిందన్నఅంశంపై దృష్టిపెట్టారు. బ్రిడ్జి కుప్పకూలిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కాగా గత ఏడాది ఇదే సమయంలో గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మోర్బి పట్టణంలో మచ్చూ నదిపై కేబుల్ బ్రిడ్జి ఒక్కసారిగా నదిలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 132 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాద సమయంలో వంతెనపై 400 మందికి పైగా పర్యాటకులు ఉన్నట్లు సమాచారం.

## తమిళనాడు రాజ్‌భవన్‌పై పెట్రోల్ బాంబు దాడి..

### స్పాట్‌లోనే పట్టుకున్న పోలీసులు..




చెన్నై, అక్టోబర్ 25: తమిళనాడు రాజ్‌భవన్ ఎదుట పెట్రోల్ బాంబు దాడి జరిగింది. చెన్నైలోని గిండీలోని గవర్నర్ హౌస్ ఎదుట పెట్రోల్ బాంబు విసిరేందుకు ప్రయత్నించిన ప్రముఖ రౌడీ కరుక్క వినోద్‌ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మూడు రోజుల క్రితమే జైలు నుంచి (మిగతా 2లో..)

## రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు: మంత్రి హరీశ్‌రావు



సంగారెడ్డి : మునుగోడు మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సదాశివపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనబిన్ ఫౌండేషన్ నేత ముఖీమ్ తన మద్దతుదారులతో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయనకు హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అన్న, తమ్ముడు చెరొక పార్టీలో ఉంటూ.. ఇన్నాళ్లు అన్న బీజేపీకి, తమ్ముడు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చినా ఏ పార్టీ కూడా చర్యలు తీసుకోలేదన్నారు. రెండు పార్టీలు కలిసి, తెలంగాణ బిడ్డను ఓడించాలని ప్లాన్ చేశాయన్నారు. సిద్ధాంతం లేని పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మరు అని స్పష్టం చేశారు. (మిగతా 2లో..)

## ఇజ్రాయెల్-హమాస్ వార్‌పై జో బైడెన్ కీలక వ్యాఖ్యలు



జెరూసలెం : గాజాపై భూతల దాడులకు ఇజ్రాయెల్ సిద్ధమవుతుండగా, ఇజ్రాయెల్–హమాస్ వార్‌పై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు క్షీణించడం, పెద్దసంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. తాము వెన్నంటి ఉన్నామనే భరోసా ఇచ్చిన జో బైడెన్ ఇజ్రాయెల్ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. యుద్ధ వ్యూహాల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఇజ్రాయెల్‌ను కోరారు. మరోవైపు గాజా స్ట్రిప్‌లో భూతల దాడులకు సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) స్పష్టం చేశాయి. ఇక గాజాలో మిలిటెంట్ గ్రూప్ హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. 400 మిలిటెంట్ టార్గెట్లపై ఫోకస్ చేస్తూ దాడులను తీవ్రతరం చేసింది. సోమవారం రాత్రి నుంచి కొనసాగుతున్న దాడుల్లో డజన్ల కొద్దీ హమాస్ ఫైటర్లను మట్టుబెట్టామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. వీరిలో ముగ్గురు డిప్యూటీ బెటాలియన్ కమాండర్లు ఉన్నారని వెల్లడించింది.

(మిగతా 2లో..)

## హైదరాబాద్ అభివృద్ధి, సీఎం కేసీఆర్‌పై జయప్రకాశ్ నారాయణ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంపై లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్థికాభివృద్ధిని, సంపద సృష్టిని ఆపకూడదని, అదే సమయంలో సంక్షేమం ద్వారా సామాన్యుడిని ఆదుకోకుంటే ప్రజాస్వామ్యం నడవదని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఈ సమతూకాన్ని పాటించే ప్రయత్నాలు విజయవంతంగా చేసిందని అభినందించారు. ఇది గర్వించాల్సిన విషయం..కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో సామరస్యాన్ని పెంచడంతోపాటు హైదరాబాద్ నగరాన్ని మరింత వేగంగా, సమర్థవంతంగా అభివృద్ధి చేసిందని చెప్పారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించడంలో సఫలమయ్యారని పేర్కొన్నారు. చాలామంది ఉత్తరాదివారు కూడా హైదరాబాద్‌లో ఆస్తులు కొంటున్నారని, ఇది ఎంతో గర్వించాల్సిన విషయమని చెప్పారు. ఇంతకాలం వాళ్లను పురుగుల్లా చూశారుఅర్బన్ డెవలప్‌మెంట్ అనేది ఎంతో క్లిష్టమైనదని, మన దేశంలో పెట్టుబడి పెట్టి సంపద సృష్టిస్తే అది పాపం చేశారనే భావన ఎంతో కాలంగా ఉందని అన్నారు. పదిమందికి ఉపాధి కల్పించేవాడు దేవుడని, ఆత్మవిశాసాన్ని, సంపదను పెంచి, ఆదాయాన్ని తెచ్చేవాడు దేవుడని, (మిగతా 2లో..)

## హైదరాబాద్ అభివృద్ధి, సీఎం కేసీఆర్‌పై జయప్రకాశ్ నారాయణ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అటువంటివాళ్లకు ఇప్పుడు గౌరవం లభిస్తున్నదని తెలిపారు. ఇంతకాలం వాళ్లను పురుగుల్లా చూశారని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో రిస్క్ తీసుకొని తాను కొంత సంపాదించి, నలుగురికి ఉపాధి చూపించేవాడు దేశానికి అవసరమని చెప్పారు. దానికోసం మౌలిక సదుపాయాలు, అర్బనైజేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ అవసరమని, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ ట్యక్లైమేట్ ఉండాలని, ఇవి లేకుండా ప్రభుత్వ ఉద్యోగులవల్ల దేశం బాగుపడుతుందనే భ్రమనుంచి బయటపడాలని సూచించారు. తెలంగాణలో ఒక ప్రోయాక్టిక్ వాతావరణాన్ని ఏర్పాటు చేశారని కితాబిచ్చారు.

## ఖమ్మం వార్..

(మొదటి పేజీ తరువాయి)

అహంకార పూరిత వ్యాఖ్యలను ప్రజలను గమనించాలన్నారు. BRS హ్యాట్రిక్ పక్కా.. ఖమ్మంలో మళ్లీ తన గెలుపే గ్యారెంటీ అంటున్నారు పువ్వాడ. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటికిచేరాయన్నారు. ఖమ్మం ప్రజలు బీఆర్ఎస్‌తోనే ఉన్నారంటూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు పువ్వాడ అజయ్. ఖమ్మం ఖచ్చితంగా కాంగ్రెస్ చేతికేనంటున్నారు తుమ్మల. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. 40 ఏళ్లు కష్టపడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. రాహుల్-రేవంత్ ఆహ్వానం మేరకే కాంగ్రెస్‌లో చేరానన్నారు. ఖమ్మం జిల్లాలో అవినీతి అరాచకాలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు తుమ్మల. ఖమ్మంలో పువ్వాడ అజయ్- తుమ్మల నాగేశ్వరరావు మధ్య సవాళ్ల వార్ పీక్స్‌కు వెళ్లింది. నాట్ ఓన్లీ ఖమ్మం. జిల్లాలోని పదికి పది నియోజవర్గాల్లో బీర్ఎస్‌దే గెలుపని పువ్వాడ.. జిల్లాలో టోటల్‌గా క్లీన్ స్వీప్ కాంగ్రెస్‌దేనని తుమ్మల శపథాలు చేశారు. పరస్పర ఆరోపణలు..విమర్శలు సవాళ్లతో ఖమ్మం రాజకీయం అంతకంతకు వేడుక్కుతోంది.

## ఆపరేషన్ గులాబీ కంటిన్యూ..

(మొదటి పేజీ తరువాయి)

తదుపరి 13 రోజులలో, తాత్కాలిక షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ మూడు నియోజకవర్గాల చొప్పున.. 26 బహిరంగ సభలలో ఆయన ప్రసంగిస్తారు. అక్టోబరు 27న పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటలలో జరిగే బహిరంగ సభల్లో ఆయన పాల్గొని నవంబర్ 9న సిద్దిపేట జిల్లా కోనాయిపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి.. గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేసి అనంతరం బహిరంగ సభకు హాజరుకానున్నారు. అదే రోజు కామారెడ్డిలో సమావేశం ఏర్పాటు చేశారు. BRS చీఫ్ మూడవ స్పెల్‌లో మిగిలిన నియోజకవర్గాలను సందర్శించనున్నారు. దీని కోసం ఈ నెలాఖరులో షెడ్యూల్ ఫిక్స్ అయ్యే అవకాశం ఉందని ఇక్కడ పార్టీ వర్గాల సమాచారం.

## తమిళనాడు రాజ్‌భవన్‌పై పెట్రోల్ బాంబు దాడి..

(మొదటి పేజీ తరువాయి)

బయటకు రావడానికి గవర్నర్ అనుమతి ఇవ్వలేదన్న కోపంతో పెట్రోల్ బాంబు విసిరేందుకు ప్రయత్నించినట్లు కరుక్క వినోద్ అంగీకరించాడు. తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. ఇవాళ (అక్టోబర్ 25) సాయంత్రం 4 గంటలకు చెన్నైలోని గిండిలో ఉన్న రాజ్ భవన్ గేట్ నంబర్ వన్ వద్దకు వచ్చిన ఒక వ్యక్తి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాంబును విసిరాడు. రాజ్ భవన్ గేట్ సెక్యూరిటీ పోలీసులు నిలబడి ఉండగా, అకస్మాత్తుగా తన చేతిలోని పెట్రోల్ బాంబు విసరడంతో అది గేటు దగ్గర పడిపోయింది. దీంతో భయాందోళనకు గురైన పోలీసులు వెంటనే ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు: మంత్రి హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి రోజు మాట్లాడుకొని పని చేస్తున్నారని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి మరికొందరిని కాంగ్రెస్ పార్టీలోకి పంపే యత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ సరెండర్ అయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీంతో కషాయానికి, కాంగ్రెస్‌కు మధ్య ఉన్న బంధం బట్టబయలు అయిందన్నారు. కేసీఆర్‌ను తట్టుకోలేక, బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు పన్నుతున్నాయని మండిపడ్డారు. ముఖీమ్ సహకారంతో సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఆయన కోరిక మేరకు సదాశివపేటలో ఇంటి స్థలాలు లేనివారికి స్థలాలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని స్పష్టం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన జగ్గారెడ్డి.. ఏ ఒక్క రోజు కూడా నియోజకవర్గంలో పర్యటించలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్-హమాస్ వార్‌పై జో బైడెన్ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

సముద్రం నుంచి సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకువచ్చేందుకు హమాస్‌కు సహకరించే టన్నెల్‌తో పాటు మసీదుల్లో హమాస్ కమాండ్ సెంటర్లను ధ్వంసం చేశామని పేర్కొంది. మరోవైపు హమాస్‌తో యుద్ధంలో భాగంగా గాజా స్ట్రిప్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. యుద్ధాన్ని తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అనుకూల పరిస్థితులు సృష్టించుకోవడమే లక్ష్యంగా పెట్టుకొన్నట్టు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తాజాగా వెల్లడించారు. గాజా సిటీలోని పౌరులు దక్షిణ గాజాలోకి వెళ్లిపోవాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు గాజాపై వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్.. హమాస్‌ను పూర్తిగా నాశనం చేసే లక్ష్యంతో తదుపరి భూతల దాడులు చేపట్టాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

# ఎన్నికల నిర్వహణ కొరకు పకడ్బంధీగా ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 25, ప్రజాపాలన :శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు విధులు కేటాయించబడిన అధికారులు ఏ చిన్న పొరపాటుకు తావు లేకుండా బాధ్యతగా విధులు నిర్వహిస్తూ పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం ఎన్నికల నిర్వహణలో భాగంగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు కొరకు జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాల, నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, 004-మంచిర్యాల రిటర్నింగ్ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, నవంబర్ 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15 న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లా వ్యాప్తంగా 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్, ఎన్నికల విభాగం అధికారులు, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుకై ప్రజలు ఎదురుచూస్తున్నారు

**ఎలక్షన్ ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్**



చేవెళ్ల,అక్టోబర్ 25 (ప్రజా పాలన):రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ఎలక్షన్ ఎప్పుడు జరుపుతారని, ప్రజలు ఎదురుచూస్తున్నారని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని స్థానిక నేతలతో ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అంతా కలిసి విజయం కోసం కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చందరన్నారు. కుటుంబ పాలనకు ప్రజలు త్వరలోనే ఓటు ద్వారా బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య అనుచరులు ప్రజలపై దాడి చేస్తూ విర్రవీగుతున్నారని వారికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. పార్టీలు మారిన కేఎస్ రత్నం, కాలే యాదయ్య లను ఈసారి ఎలక్షన్లలో ఓడిస్తామని అన్నారు. నవపేట్ మండలానికి చెందిన ఉపేందర్ రెడ్డి పై ఎమ్మెల్యే యాదయ్య అనుచరులు దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే చేవెళ్ల అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. అనంతరం మల్కాపూర్, తంగడిపల్లి గ్రామాలకు చెందిన భారతీయ జనతా పార్టీ, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు భీం భరత్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింపుల సత్యనారాయణ రెడ్డి, స్థానిక సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, దేవర సమత వెంకట్ రెడ్డి, గోనే ప్రతాపరెడ్డి, పడాల రాములు, ప్రభాకర్, వీరేందర్ రెడ్డి, గుడిపల్లి పెంటారెడ్డి, మద్దెల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వాజిద్, పాటి దామోదర్ రెడ్డి, పెంటయ్య గౌడ్, మల్గారి మల్లారెడ్డి, జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ ఎమ్మెల్యేగా మీ వెంటే ఉంటా: లింగాల కమల్ రాజు



మధిర అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మధిర నియోజక వర్గ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు మున్సిపాలిటీలో పరిధిలో పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నేరుగా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించిన బి ఆర్ఎస్ పార్టీ మధిర నియోజక వర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు . ఈ కార్యక్రమంలో మొండితోక లత బి క్కీ అనిత కృష్ణ ప్రసాద్ బి వి ఆర్ కనుమూరు వెంకటేశ్వరరావు కపిల్వాయి జగన్ మోహన్ రావు వివిధ హొదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసీఆర్ షెడ్యూల్.. బిజీ బిజీ

హైదరాబాద్, అక్టోబరు 25,:దసరా విరామం తర్వాత నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని అధికార బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అక్టోబర్ 26న తిరిగి ప్రారంభించనున్నారు. ముందుగా అనుకున్నట్లుగా కాకుండా ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకున్నది. నూతన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26న అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో నిర్వహించే సభల్లో సీఎం పాల్గొననున్నారు. 27న పాలేరు, మహబూబాబాద్, వర్దన్నపేటల్లో సీఎం కేసీఆర్ సభలు జరుగనున్నాయి. మిగతా సభలు యథావిధిగా జరుగనున్నాయి. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 26వ తేదీన అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడులో సభలు జరగాల్సి ఉంది. కానీ నాగర్‌కర్నూలులో జరగాల్సిన సభను వనపర్తికి మార్చారు. మరో రోజు 27వ తేదీన పాలేరు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పర్యటించాల్సి ఉండగా.. కొత్త షెడ్యూల్ ప్రకారం పాలేరు, మహబూబాబాద్, వర్దన్నపేటకు సభలను మార్చారు.



సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ ఇదీ..

అక్టోబర్ 29 కోదాడ, తుంగతుర్తి, ఆలేరు
అక్టోబర్ 30 జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్
అక్టోబర్ 31 హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ
నవంబర్ 01 సత్తుపల్లి, ఇల్లెందు
నవంబర్ 02 నిర్మల్, బాల్కొండ, ధర్మపురి
నవంబర్ 03 భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల
నవంబర్ 05 కొత్తగూడెం, ఖమ్మం
నవంబర్ 06 గద్వాల్, మఖ్తల్, నారాయణపేట
నవంబర్ 07 చెన్నూరు, మంథని, పెద్దపల్లి

## నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న విజయ భాయి




కారేపల్లి అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: కారేపల్లి సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో బానోత్ వీరభద్రం కుమార్తె నందిత నిశ్చితార్థ వేడుకకు హాజరై వధువును ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి.వారితో పాటు ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు , గుగులోత్ శ్రీను,సర్పంచ్ నరేష్, షేక్ సైదులు ,షేక్ మజీద్ పాషా, (షేరు) ఉపేందర్ , సరస్వతి ,అజ్మీర్ హేమ్లు మధ్యా బోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



కారేపల్లి అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: దేవి నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహానికి బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు తోటకూర పిచ్చయ్య, వెంకటేశ్వర ఆలయ చైర్మన్ అడ్డగొడ ఐలయ్య ,మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రాదాలను అందచేశారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు తోటకూర పిచ్చయ్య మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందుంటూ అమ్మవారి ఆశీస్సులు మండల ప్రజలపై నుండి చల్లని దీవెనలు అందించాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో తోటకూరి పిచ్చయ్య, ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వీరన్న,బీసీ సెల్ మండల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు,నాయకులు వాంకుడోత్ కరణ్ సింగ్,మాజీ ఉప సర్పంచ్ మధు,సొసైటీ డైటరేక్టర్ బాణోత్ హిరాలల్ , లక్ష్మీనారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా పాఠ్య పుస్తకాల్లో ఇండియా బదులు భారత్



ఢిల్లీ అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: దేశంలోని అన్ని పాఠ్య పుస్తకాల్లో ఇండియా అనే పదానికి బదులు భారత్ అనే పదాన్ని చేర్చాలనే ప్రతిపాదనకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆమోద ముద్ర వేసింది.. ఈ ప్రతిపాదనను అంతటా అమలు చేయాలని కోరుతూ సిఫార్సు చేయనుంది..జాతీయ స్థాయిలో పాఠ్యపుస్తకాలు, ఇతర ప్రణాళికల్ని ఖరారు చేసేందుకు ప్రత్యేక కమిటీ ఒక ఏర్పాటైంది. అయితే.. ఇండియా బదులు భారత్ అనే పదాన్ని చేర్చాలనే ప్రతిపాదనకు ప్యానెల్ ఏకగ్రీవంగా అంగీకారం తెలిపినట్లు ప్యానెల్ చైర్మన్ ఐజాక్ బుధవారం వెల్లడించారు. కొత్త ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల్లో ఇండియా బదులు భారత్ ఉంటుందని స్పష్టం చేశారాయన..

## సరైన పత్రాలు కలిగి ఉన్నవారికి డబ్బులు తిరిగి అప్పగించాలి

**రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**



సూర్యాపేట టౌన్,అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నికల కోడ్ నేపథ్యంలో భూముల క్రయవిక్రయాల ద్వారా వచ్చిన డబ్బులు పోలీసులు తనిఖీ సమయంలో పట్టుబడితే సరైన పత్రాలు చూపించిన వారి డబ్బులు సీజ్ చేయకుండా వదిలేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అవసరాల నిమిత్తం, వివాహాల కోసం, బంగారు నగల కొనుగోలు కోసం ప్రజలు చిన్నచిన్న ప్లాట్లను అమ్ముకుంటున్నారని తెలిపారు. సరైన పత్రాలు చూపించిన వారికి పోలీసులు డబ్బులు స్వాధీనపరచుకొని ఇబ్బందులకు గురి చేయకుండా మానవతా దృక్పథంతో ఆలోచించి వదిలేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపార రంగాన్ని జీవనభృతిగా ఎంచుకొని పనిచేస్తున్న వారు ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని పోలీసులు గుర్తించి వదిలేయాలని కోరారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కోశాధికారి పాల సైదులు , నాయకులు బానోత్ జానీ నాయక్, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, అయిత గాని మల్లయ్య గౌడ్, రేస్ నాగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## లొత్తునూరు గ్రామంలో ఆపరేషన్ కొరకు పేదకుటుంబానికి ఆర్థిక సహాయం

జగిత్యాల :జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లొత్తునూరు గ్రామంలో పేదకుటుంబమైన బొడకుంటి శ్రీనివాస్ కుమారుడు అయాన్స్ హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు ఈ సందర్భంగా వైద్యుల సూచన మేరకు అయాన్స్ కు ఆపరేషన్ చేయడానికి ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకోని అయాన్స్ ఆపరేషన్ కొరకు మైదం రాకేష్ ఆద్వర్యంలో అయాన్స్ కుటుంబ సభ్యులు నానమ్మ బోడకుంటి రాజవ్వకు రాష్ట్ర పెరిక సంక్షేమ సంఘం ద్వారా 21వేయిల రూపాయల విలువ గల చెక్కును శ్రీనివాస్ ట్రస్ట్ హైదరాబాద్ సంఘం ద్వారా 5 వేల రూపాయల చెక్కును జగిత్యాల జిల్లా పెరిక సంక్షేమ సంఘం యూత్ వైఎస్ ప్రెసిడెంట్ చిరుత శ్రీనివాస్ చేతుల మీదుగా అందచేసారు.

## 26 న సీఎం కెసిఆర్ సభ కు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలిరావాలి

నాగర్ కర్నూల్, అచ్చంపేట లో నిర్వహించే సీఎం కెసిఆర్ సభ కు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలిరావాలనీ లింగాల మండల బీ ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీను నాయక్ అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సీఎం కెసిఆర్ ఏనో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. లింగాల మండలములో ప్రతి గ్రామం లో సి సి రోడ్ లు, నూతన గ్రామ పంచాయతి భావనలు, గ్రామంలో వృద్దులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు,2000 పెన్షన్, వికలాంగులకు 4000 పెన్షన్, ప్రతి కుల సంఘాలకు వివిధ రకాల పథకాలు, రైతులకు సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లనీరు, తదితర పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటున్నారని వారు కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 26 న అచ్చంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా లింగాల మండలం నుంచి వేలాది మంది టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు,

## కాంగ్రెస్ కు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు...

నాగర్ కర్నూల్ : పేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, ఎఐసిసి కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గార్లు అన్నారు. బుధవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచారంలో భాగంగా తలకొండపల్లి మండలం పెద్దూరు తాండ, దేవునిపడకల్, పడకల్ గ్రామ పంచాయతీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందినవందలాది మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. వారికి కశిరెడ్డి నారాయణరెడ్డి, చల్లా వంశీచంద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.అనంతరం రామకృష్ణాపురంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసే బాధ్యత తీసుకుంటుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజల నుండి అనుహ్యామైన స్పందన లభిస్తుందని, రాబోయే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల పెద్ద ఎత్తున హాజరు కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబికింది. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామల్లో నిర్వహించిన ర్యాలీలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## కోమటికుంటలో కాంగ్రెస్ పార్టీనుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

నాగర్ కర్నూల్ :లింగాల మండల పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు కొంగరి శ్రీకాంత్ తో పాటు 100 మంది బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జయంత్ రెడ్డి, పీ ఏ సీ ఎస్ ఛైర్మెన్ హన్మంతు రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో అచ్చంపేటలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీనీ ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని, గువ్వల బాలరాజు హ్యాట్రిక్ గెలుపు కోసం తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పై కేసు నమోదు



హైదరాబాద్ :జూబ్లీహిల్స్ లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన బీఆర్ఎస్ నేతలపై ఈసీ సీరియస్అయింది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పై కేసు నమోదు అయింది. ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ ఈసీకి టిడిపి నేతలు ఫిర్యాదు చేసరు. ఎన్నికల ప్రచారంలో ఫ్లెక్సీలు, జెండాలు కట్టి నిబంధనలు ఉల్లంఘించారంటు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పై ఫిర్యాదు చేసారు. బోరబండ పీఎస్ లో ఎమ్మెల్యే మాగంటితో పాటు కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యాయి. ఎమ్మెల్యే మాగంటి అధికార దుర్వినియోగం పాల్పడుతున్నారని ఈసీకి జూబ్లీహిల్స్ టిడిపి ఇన్ ఛార్జ్ జీవి నాయుడు ఫిర్యాదు చేసారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మళ్ళీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు ఖాయం: మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి




ఇబ్రహీంపట్నం సెప్టెంబరు 25 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల వల్ల ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా రావని లిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారులి ఈరోజు బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని బూత్ ఇన్చార్జులు కౌన్సిలర్లు ముఖ్య నాయకుల సమావేశం లిమున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరాలి వు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిమంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరిలి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ పాఠశాలలకు అలాగే వంద పడకల ఆసుపత్రికి ఆర్ డి ఓ ఆఫీస్ రిజిస్ట్రేషన్ ఆఫీసు ఎమ్మార్వో ఆఫీస్ గ్రంథాలయం కు నూతన భవనాలు ఏర్పాటు అన్ని రోడ్లు కూడా నూతనంగా ఏర్పాటు మున్సిపల్ లో దాదాపు 75 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం పూర్తయిందని మున్సిపల్ లో ప్రతి ఇంటికి కేసీఆర్ గారి ప్రభుత్వ పథకాలు అందాయని ప్రశాంత్ రెడ్డి తెలిపారు 24 వార్డులలో ప్రస్తుతము 19 వార్డులలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని తెలిపారు నిరంతర రక్షిత మంచినీరు కరెంటు అందచేయడం రైతుబంధు లాంటి పథకాలు రైతు బీమా లాంటి పథకము గంగపుత్రులకు ముదిరాజులకు చెరువుల ద్వారా ఉపాధి యాదవులకు గొర్రెపింపల ద్వారా ఉపాధి నాయి బ్రాహ్మణులకు రజకులకు ఉచిత కరెంటు పేద విద్యార్థులకు గురుకులాల ఏర్పాటు ఇలా అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే టిఆర్ఎస్ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందని వారు తెలిపారు అలాగే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడము ద్వారా వేలాదిమంది జీవితాలలో వెలుగులు నింపారని వారు అన్నారు అందరికీ ఉచిత వైద్యం అందేలా గర్భిణీలకు పౌష్టికాహారము కెసిఆర్ కిట్టు ద్వారా ప్రభుత్వము నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తుందని తెలిపారు ప్రతిపక్షాలు ఇప్పటివరకు అనేక సంవత్సరాలు రాష్ట్రాన్ని ఏలిన ప్రజలకు ఒక్క మంచి పని కూడా చేయలేదు. వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఇవ్వడం లేదు అంతేకాకుండా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చేటువంటి అనేక సంక్షేమ పథకాలను ఆపివేయడానికి కాంగ్రెస్ బిజెపిలో కుట్రలు చేస్తున్నాయన్నారు ఈ సందర్భంగా రేపటినుండి ఇంటింటికి బిఆర్ఎస్ పథకాలను ప్రచారం చేయడానికి ప్రతి ఒక్క ఇంటికి ప్రతి ఓటర్ ని కలవడానికి మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారి నాయకత్వంలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆకుల యాదగిరి గారు తెలిపారు. ఇందులో భాగంగా రేపు వెంకటరమణ కాలనీలోని ఈదమ్మ గుడి నుండి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా నాలుగు వందల కే సిలిండర్లు 5000 రూపాయల పింఛను పథకాన్ని ప్రజలందరికీ వివరించి వారి మద్దతు కోరుతామని నాయకులు తెలిపారు

ఈ కార్యక్రమంలో తాళ్ల మహేష్ గౌడ్, ఆకుల సురేష్, కౌన్సిలర్లు భాను జగన్, సుల్తాన్ భాయ్,శంకరయ్య, సుధాకర్ నాయకులు నీలం భాను,యాచారం, రవి, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, షబ్బీర్, కొండ్రు రవి, రవి, బుర్ర రమేష్, కొండ ప్రవీణ్, మార్కెట్ డైరెక్టర్ కిరణప్ప, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వినోద్ కుమార్, గుప్తా ఉపాధ్యక్షులు భీమ్రావు, శివకుమార్, గడ్డం రాములు, వివిధ వార్డుల అధ్యక్షులు మోబిన్, రవి, కృష్ణ, చింతపట్ల కుమార్, ఏదుల అశోక్, ప్రభు కె.వి.రమేష్ రాజు నీలంపాలు చింతం రాజేందర్ యాదవ్,రవీందర్,కాట్రోత్ మురళి నాయక్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన ఉండాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 25 (ప్రజాపాలన,ప్రతినిధి) :అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైనదని, అప్రమత్తంగా ఉంటూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈవిఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లచే సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఈవీఎం, వి వి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చిన సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారి నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



వేడిపల్లి, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి):దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ యందు ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారు 9 రోజులు పూజలు అందుకున్న అమ్మవారి ఊరేగింపు నిమర్జన కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ,విహారికా కాలనీ, సాయిల్స్ కాలనీ, క్రాంతి కాలనీ మహిళలు, పెద్దలు, కాలనీవాసులు, యువతీ యువకులు పాల్గొని అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి వాసవి మిత్రమండలి సంపూర్ణ మద్దతు



మేడిపల్లి, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ప్రజలనుంచి రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం వాసవి మిత్రమ%శీ%డలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వారు బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ప్రజాసేవే లక్ష్యంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గంలో ఎవ్వరికి ఏ అపదవచ్చినా కొండంత అండగా ఉంటూ ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు బండారి లక్ష్మారెడ్డి వెంటే తాముంటామని, ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే అది బీఅర్ఎస్ పార్టీతోనే సాధ్యం అంటూ, కారు గుర్తుకు ఓటు వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధానకార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్త, బాచెల్లి నవీన్ గుప్త, నంగునూరి అశోక్ గుప్త, బెలిదే భగవాన్ గుప్త, ఏచూరి నాగేశ్వరరావు గుప్త, చందా సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నా: కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



హైదరాబాద్: మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. కెసిఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం మరో ఐదు వారాల్లో నెరవేరుతుందని భావిస్తున్నాను. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. ఏడాదిన్నర క్రితం తెలంగాణలో అధికార బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన బిజెపి, ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో కొంత డీలా పడిందని అయన అన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు అధికార బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ను భావిస్తున్నారు. అందుకే నేను కూడా తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాను.తెలంగాణలో అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడే శక్తి భారతీయ జనతా పార్టీకే ఉందని భావించి 15 నెలల క్రితం నేను మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం అందరికి తెలిసిందే. గత ఏడాది అక్టోబర్ నెలాఖరున మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిషా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా గారి ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి అధికార బీఆర్ఎస్ ను ఓడించినంత పని చేశాను. ఒక రాజకీయ యుద్ధం మాదిరిగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 100 మంది ఎమ్మెల్యేలు మరో వంద మంది ఇతర సీనియర్ నేతలను ప్రచారంలోకి దింపి వందల కోట్లు ఖర్చు చేసి, భారీ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పటికీ స్వల్ప తేడాతో నెగ్గి, నైతికంగా ఓడింది. మునుగోడు ఉప ఎన్నికల్లో నా విజయం కోసం ప్రయత్నించిన బిజెపి నేతలు కార్యకర్తలు శ్రేయోభిలాషులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అవినీతిలో మునిగిన కేసీఆర్ సర్కారుపై కేంద్రం చర్యలు తీసుకుంటుందన్న తెలంగాణ ప్రజల కోరిక నెరవేరకపోవడంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతూ వచ్చాయి. అధికార బి.ఆర్.ఎస్ కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదగలేక పోవడంతో ఆ స్థానంలోకి కాంగ్రెస్ వచ్చింది. సకల జనుల పోరాటంతో సాకారమైన ప్రత్యేక తెలంగాణ పదేళ్ల కెసిఆర్ సర్కారు అరాచక పాలనతో గాడి తప్పింది. అధికార మార్పును కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నేను కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నాను. తప్పనిసరి పరిస్థితుల్లోనే బిజెపికి రాజీనామా చేస్తున్నాను. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా నాకు నియంతృత్వ కేసీఆర్ సర్కారుపై యుద్ధం చేసే అవకాశం కల్పించిన బిజెపికి ధన్యవాదాలు. కెసిఆర్ సర్కారుపై యుద్ధం చేయాలని ప్రోత్సహించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలంగాణ ప్రజల ఆలోచనల మేరకు పార్టీ మారాలని నేను తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి పెద్దలు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని అయన పేర్కొన్నారు.నాడు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరినా, నేడు బిజెపి నుంచి కాంగ్రెస్ లోకి మారుతున్నా లక్ష్యం మాత్రం ఒకటే. కేసిఆర్ కుటుంబ అవినీతి, అరాచక, అప్రజాస్వామిక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడమే. నేను ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదు, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసమే తపన పడ్డాను. నియంత కెసిఆర్ పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్ లో చేరుతున్న నన్ను ఆదరించాలని రాష్ట్ర ప్రజలని కోరుతున్నానని అన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్లునందిని



మధిర అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలోలిశ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎల్పీ లీడర్ మల్లు భట్టి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిమల్లు నందినివిక్రమార్కవారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 26,అక్టోబరు 2023

# ఈ క్రూరత్వం ఈనాటిది కాదు!

కొన్ని రోజులుగా పాలస్తీనాకూ, ఇజ్రాయిల్‌కూ మధ్య కొత్తగా జరుగుతున్న యుద్ధంలో కొన్ని వేలమంది పిల్లలూ, స్త్రీలూ, పురుషులూ, వృద్ధులూ, హత్యలకు గురవుతున్నారు. అసలు యుద్ధాలు అంటేనే హత్యలు! రెండో ప్రపంచయుద్ధం జరుగుతున్న కాలంలో రాసిన ఒక 'మ్యూజింగ్స్'లో, చలంగారు యుద్ధాల గురించి ఇలా అంటారు: 'హత్యలు! ఎక్కడ చూసినా హత్యలు! యుద్ధం ముందు హత్యలు! యుద్ధమంతా హత్యలు! యుద్ధం తర్వాత హత్యలు! పదివేలమందిని హత్య చేశారంటే, అది వినేవారికి అవి ఉత్త అంకెలు. చీమలమల్లే పుట్టుకొచ్చే ఈ ప్రజలలో పదివేలమంది ఒక సంఖ్య కాదు. మళ్ళీ నిండుకుంటారు అవలీలగా. కానీ, ఒక్క జీవితం, ఒక మనిషిది. ఆలోచించి, మాట్లాడి, ప్రేమించి, కలలు కనే ఒక్క జీవితం! ఇంక ఎన్నడూ తిరిగిరాని జీవితం! అనేకమైన సజీవమైన లతలతో ఇతరుల్ని పెనవేసుకున్న జీవితం! ఎంత విలువ!'గత 75 ఏళ్ళుగా దురాక్రమణలూ, హత్యలూ ప్రధానంగా ఇజ్రాయిల్ వేపునించే జరిగాయి. మొన్న మొదలైంది మాత్రం పాలస్తీనాకు చెందిన 'హమాస్' దాడితోనే! మెజారిటీ పాలస్తీనా జనాలు ఓట్లు వెయ్యగా ప్రభుత్వాధికారంలోకి వచ్చిన పార్టీ హమాస్. ఎవరు ఎప్పుడు మారణకాండ మొదలెడితేనేమీ, చచ్చిపోయేదీ, అంగవైకల్యం చెందేదీ సాధారణ ప్రజలూ, సైనికులే!మరీ ప్రాచీన చరిత్ర సంగతి తెలీదు గానీ, వలస పాలనా కాలంలో, మొదట్లో అరబ్బులు మెజారిటీగానూ, యూదులు తక్కువ సంఖ్యలోనూ వున్న ప్రాంతం పాలస్తీనా. ఆ తర్వాత, ప్రపంచంలో అనేక దేశాల్లో చెల్లాచెదురుగా వున్న యూదులు, తమ మతానికి చెందిన ప్రాచీన ఆరాధనాలయాలున్న పాలస్తీనాకి వచ్చి, స్థిరపడ్డం మొదలుపెట్టారు. అప్పటికి ఇజ్రాయిల్ అనే పేరుతో ఒక దేశం అంటూ లేదు. ఆ కాలంలో, బ్రిటన్‌కి పాలస్తీనా ఒక రకమైన వలసగా వుండేది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత, ఐక్యరాజ్యసమితి పాలస్తీనా భూభాగాన్ని రెండు రాజ్యాలుగా– ఇజ్రాయిల్‌గానూ, పాలస్తీనాగానూ – విభజించాలని తీర్మానించింది. ఈ విభజన తీర్మానం కారణంగా యూదులకూ, అరబ్బులకూ మధ్య ఘర్షణలు జరిగాయి.ఇజ్రాయిల్, తనకు కేటాయించిన భూభాగాన్ని మించి ఇంకా ఆక్రమించే ఉద్దేశంతో, 1948లో, బ్రిటన్ పాలన ముగిశాక, స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. దాన్ని పాలస్తీనా అరబ్బులు వ్యతిరేకించగా యుద్ధం జరిగింది. ఆ యుద్ధం సమయంలో, ఇజ్రాయిల్ తనకి ఐక్యరాజ్యసమితి కేటాయించిన భూభాగాన్ని దాటి, పాలస్తీనాలో అనేక ప్రాంతాల్ని ఆక్రమించుకుంది. ఇంక అప్పటినించీ, ఇప్పటి దాకా యుద్ధాలూ, శాంతి చర్చలూ, కాల్పుల విరమణలూ, మళ్ళీ ఆక్రమణలూ, యుద్ధాలూ... ఇలా సాగుతూనే వుంది. పైగా, తను ఆక్రమించిన ప్రదేశాల చుట్టూ ఎత్తయిన గోడలూ, కొన్ని చోట్ల కంచెలూ కట్టి, పాలస్తీనా ప్రజల కదలికల మీద కఠినమైన ఆంక్షలు పెట్టింది. పాలస్తీనా ప్రజల వేపు న్యాయం వుందనీ, ఇజ్రాయిలే దురాక్రమణదారనీ ప్రపంచ దేశాలన్నిటికీ తెలుసు. కానీ, అగ్రరాజ్యాల ఆర్థిక, రాజకీయ లావాదేవీల వల్ల, సమస్యకి పరిష్కారం దొరకలేదు. అందుకే, పాలస్తీనా జనం, తమ రక్షణ కోసం, ఉగ్రవాద సంస్థగా ముద్రపడినప్పటికీ, 'హమాస్'ని అధికారంలోకి రానిచ్చారు. ఉగ్రవాద సంస్థలు చేసే పనులేమిటంటే: శత్రు పక్షపు సైన్యంతో తలపడడం, శత్రు పక్షపు ప్రజల్ని బెదిరించడం, బలవంతంగా ఎత్తుకెళ్ళడం, చిత్రవధలకు గురిచేయడం, చంపడం వంటి క్రూరమైన పనులు చెయ్యడం. ఇజ్రాయల్ ప్రభుత్వానిది కూడా ఉగ్రవాద పంథాయే అని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ఎన్నో ఆధారాలతో, ఎప్పటినించో చెపుతున్నాయి.ఏ పక్షం వారు చేసినా, తమదే ధర్మ యుద్ధం అని చెప్పుకున్నా, నిజంగానే ఒక పక్షానికి చాలా అన్యాయం జరిగింది అనుకున్నా, ఉగ్రవాదం అనేది క్రూరమైనదే! అది బాధితులకు దోపిడీ పీడనల నించి విముక్తి నివ్వదు. పైగా, ఒక పక్షం ఇంకో పక్షం మీద చేసే దౌర్జన్యాల్ని జనాలు సమర్థించే ?స్థితికి దారితీస్తుంది. సరైన పోరాట పంథానించీ బాధితుల్ని పక్కదారి పట్టిస్తుంది. ఇప్పుడు జరుగుతున్న క్రూర చర్యలకు ప్రధాన బాధ్యత ఇజ్రాయిల్‌దే అయినా, హమాస్ చర్యలు కూడా ఒక కారణం! కానీ, ఇప్పుడు, పాలస్తీనా వేపు నించీ జరిగిన మారణకాండనే పదే పదే ఎత్తి చూపుతున్నాయి టీవీలూ, పత్రికలూ! ఏమీ తెలియని ఇజ్రాయిల్ పసిపిల్లల్ని హమాస్ కిరాతకంగా చంపిన దృశ్యాలను పదే పదే చూపుతున్నారు. హమాస్ చర్యల్ని మాత్రమే చూపి, ఇజ్రాయిల్ సైన్యం జరుపుతున్న కిరాతకాల్ని ఖండించకపోవడం దారుణం. భారత ప్రధాని చేసిన పనికూడా ఇదే! అంటే, ఇజ్రాయిల్ చేసే దౌర్జన్యకాండకి మద్దతు ఇవ్వడమే కదా ఇది? ఎన్నికల సభల్లో ప్రధాని మోదీ తరచూ ఇచ్చే నినాదం: 'జై బజరంగ్ బలీ' (జై హనుమాన్) అని! ఆ బజరంగబలి చేసిన పనుల్ని, ఈ యుద్ధ సమయంలో ప్రజలు తెలుసుకోవాలి. ప్రధానీ, అతని పార్టీ, రాజకీయ అధికారం కోసం వాడుకునే పవిత్ర గ్రంధంలో, ఒక ఘట్టం చూడాలి. లంకా దహన వర్ణనలు చూడండి! 'కోటి సూర్యులతో సమానుడగు అగ్ని, పిడుగులు పడినటుల, నానా విధములగు భయంకరమైన శబ్దములచే, బ్రహ్మాండమును జీల్చు దానివలె, లంక నంతయును జుట్టుకొని వెలింగెను.' – 'ఓ తండ్రీ! ఓ బిడ్డా! ఓ కాంతుడా!.... ఓ జీవితమా!.... అన్నియు నాశనమైనవి గదా? అని చెప్పుకొనుచు రాక్షసులు కొందరు బహు విధముల ధ్వనులు చేసిరి.' – 'కొందరు స్త్రీలు, తలలు విరియ బోసుకుని, చంటి బిడ్డల నెత్తుకొని, కాలుచుం మిద్దెల మీద నుండి, త్వరగ కిందబడుచు ఆకాశములో మెరుపుల వలె ప్రకాశించిరి.' – 'అగ్ని, కట్టెల చేతనూ, కసవు చేతనూ తృప్తి గాంచలేదు. రాక్షసుల శవములతో భూమి తృప్తి పొందలేదు. వానర శ్రేష్టుడగు హనుమంతుడు, నిప్పు పెట్టి తృప్తి పొందలేదు.' – 'అగ్ని జ్వాలలు కొన్ని ప్రదేశములలో మోదుగు పూల వలెను, కొన్నిచోట్ల బూరుగు పూల వలెను, కొన్ని చోట్ల కుంకుమ పూల వలెను ప్రకాశించినవి.' – 'కొన్నిచోట్ల, అగ్ని చల్లారిపోవు సమయములో, పొగ వ్యాప్తమై చేరిన మేఘములు నల్ల కలువల వలె ప్రకాశించినవి.' – 'లంకలో నుండు ఉత్తములగు రాక్షసులందరును గూడి ఈ ప్రకారము జెప్పుకొనిరి.' – 'సమస్తమైన దేవతలూ, రుషి శ్రేష్ఠులూ, గంధర్వులూ, విద్యాధరులూ చెప్పుటకు సాధ్యము గాని సంతోషమును బొందిరి.' – ఈ బీభత్స దృశ్యాలను, 'సుందర' దృశ్యాలుగా పవిత్ర గ్రంధంలో వర్ణించారు. (సుందర కాండ, సర్గ 54, శ్లోకాలు 18 నించీ 44 దాకా. 'రామాయణా'నికి, చదలువాడ సుందర రామ శాస్త్రులు గారి అనువాదం. ప్రచురణ: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి. )శత్రు దేశపు పిల్లలనీ, తల్లులనీ బాధలకి గురిచేసే భావాలు కేవలం ఒక్క మతగ్రంధంలోనే కాదు, అన్ని మతగ్రంధాలలోనూ చూడవచ్చును. ఉదాహరణకి, 'జిహాద్' (ధర్మయుద్ధం) నియమాలలో ఒకటి: 'కావాలని చెయ్యకపోతే, రాత్రిపూట శత్రువుల మీద దాడి జరిపినప్పుడు మాత్రం స్త్రీలనీ, పిల్లల్నీ చంపవచ్చును.' ('కితాబ్ అల్ జిహాద్ వల్ సిదూర్', చాప్టరు 9, బుక్–19, నంబర్ –4321). ఇంకో మత గ్రంధం నించీ: 'ఆ జ్ఞానులు తన్ను అపహసించిరని హేరోదు గ్రహించి బహు ఆగ్రహము తెచ్చుకొని బేత్లెహేములోను దాని సకల ప్రాంతములలోను, రెండు సంవత్సరములు మొదలుకొని తక్కువ వయస్సు గల మగపిల్లలనందరిని వధించెను' (మత్తయి, 2–16)ఇప్పుడు జరుగుతున్న యుద్ధాలను చూస్తే, ప్రపంచంలో ఇంకా మానవ సమాజం ప్రారంభం కాలేదనీ, ధర్మ–అధర్మ పక్షాలు రెండూకూడా, మనుషులవలే గాక, ఆటవిక ధర్మం ప్రకారం క్రూర మృగాలవలే ప్రవర్తిస్తున్నాయనే అర్థానికి రావల్సివస్తుంది! చివరిగా చెప్పుకోవలిసింది: పాలస్తీనా ప్రజల పోరాటం పూర్తిగా న్యాయమైనది. అయినప్పటికీ, హమాస్ వంటి సంస్థలు చేసే పనుల వల్ల, పాలస్తీనా ప్రజలకు రావలిసిన సానుభూతి దొరకదు.

# పారదర్శకత జవాబుదారీతనానికి నీరుగార్చిన కేంద్ర ప్రభుత్వం

గడార్లు గాలికి పోతుంటే ఏకులు పట్టుకొని వేలాడుతున్నట్లు ఉంది కేంద్ర ప్రభుత్వ పని విధానం. తనకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ పార్టీలపై ఆగమేఘాలమీద ఇడి, సీబీఐ, ఐటీ కేసులు బనాయించి లోపల పెడుతున్న ప్రభుత్వం సెప్టెంబర్ 26న సీనియర్ అధికారులకు అందిన సూచనల మేరకు, కొనసాగుతున్న అన్ని ఆడిట్‌లను నిలిపివేయాలని ఆదేశించింది.పై నుండి వచ్చిన వివరణాత్మక వివరణలను అందించకుండా, అటువంటి ఆడిట్‌లన్నింటినీ ఆపాలని సీనియర్ అధికారులు ఫీల్డ్ ఆఫీసర్‌లను కోరారు. కేంద్ర ప్రభుత్వం మౌఖిక ఆదేశాల మేరకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇటీవల ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవే మరియు ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులలో అవినీతిని కాగ్ నివేదించింది. మూడు కాగ్‌లు ఈ మోసాలను బట్టబయలు చేయడంతో పాటు అధికారుల బదిలీ కూడా పెద్ద దుమారమే లేపింది. వచ్చే నెలలో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మరికొద్ది నెలల్లో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇలాంటి నివేదికలు రాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ చర్య తీసుకున్నట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. 'అన్ని ఫీల్డ్ వర్క్‌లను ఆపండి' అని మౌఖిక ఆదేశాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అందుకు అధికారులుకు వ్రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వలేదు. అక్టోబర్ మొదటి వారంలో, న్యూఢిల్లీలోని కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ కార్యాలయంలో "అన్ని ఫీల్డ్ వర్క్‌లను నిలిపివేయండి" అని "మౌఖిక ఆదేశాలు" జారీచేశారు. మంత్రిత్వ శాఖలు అనుబంధ విభాగాల ఆడిటింగ్ కోసం ఈ ఫీల్డ్ వర్క్ చాలా ముఖ్యమైనది – ఇది చివరికి దేశం యొక్క అధికారిక ఆడిట్ బాడీ ద్వారా నివేదికలను అందిస్తుంది. ప్రభుత్వ ఖర్చులు, ఆర్థికాలపై జవాబుదారీతనం మరియు తనిఖీలను స్థాపించడంలో సహాయపడుతుంది. వ్రాతపూర్వక ఉత్తర్వులు వచ్చిన తర్వాత మాత్రమే ఫీల్డ్‌లోని వారికి అన్నిక్షేత్రస్థాయి పనులను ఆపమని సూచనలను పంపుతామని అధికారులు తెలిపారు. పూర్తిగా మౌఖిక ఆదేశాలను అనుసరించడం వలన వారు ఏదైనా విచారణకు లేదా చట్టపరమైన చర్యలకు గురవుతారు, ఈ విషయాన్ని భవిష్యత్తులో ఏదైనా ప్రభుత్వం లేదా ప్రస్తుత ప్రభుత్వం కూడా తర్వాత తేదీలో తెరిచి నట్లయితే తీవ్ర పర్యవసానాలకు గురికావలసి వస్తుంది. గిరీష్ చంద్ర ముర్ము ఏ నివేదికపై సంతకం చేయడం లేదు అన్ని కాగ్ నివేదికలు తప్పనిసరిగా తన సంతకాన్ని కలిగి ఉండాలి, ఇన్‌చార్జ్ అధికారితో పాటు, ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ అధికారి కూడా తప్పనిసరిగా సంతకం చేయాల్సి ఉంటుంది. కాగ్ సంతకాలు లేకుండా పార్లమెంటులో నివేదికలు పెట్టలేరు. కాగ్ అనేది దేశంలోని అత్యున్నత ఆర్థిక పర్యవేక్షణ సంస్థ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవహారాలను ఆడిట్ చేయడానికి రాజ్యాంగబద్ధంగా ఆదేశించబడింది.

మోడీ గొప్ప ఆర్భాటంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ ద్వారకా ఎక్స్ప్రెస్ వే లో అవినీతిని బహిర్గతం చేసిన ఆడిట్ రిపోర్టులకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న అధికారులను బదిలీ చేశారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ వంటి ప్రతిపక్ష పార్టీలు బిజెపి ప్రభుత్వం "అవినీతి" మరియు బెదిరింపులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ మొదటి హయాంలో కాగ్ కార్యాలయం చాలా తక్కువ స్థాయి కార్యకలాపాలు జరిపారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు అనుబంధ విభాగాలకు సంబంధించిన కాగ్ నివేదికలు 2015లో 55 నుండి 2020లో కేవలం 14కి తగ్గాయని 2021లో దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తులో తేలింది. దాదాపు 75% నివేదికల్లో క్షీణత. కాగ్ నివేదికలు, ఒకప్పుడు పాలన–సంబంధిత టెడియమ్‌గా పరిగణించబడ్డాయి, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 'కాఫిన్–గేట్' మరణించిన భారతీయ సైనికులకు పేటికల కొనుగోలులో అధిక ఖర్చులు చేశారని కాగ్ నివేదిక తెలుపడంతో అప్పటి రక్షణ మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్ రాజీనామా చేయవలసి వచ్చింది. తరువాత, వినోద్ రాయ్ కామన్వెల్త్ గేమ్స్ 2010, 2%+% స్పెక్ట్రమ్, బొగ్గు విధానాలపై ఆడిట్ నివేదికలను విడుదల చేయడంతో, యూపీఏ ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. గత వర్షాకాల సమావేశాల్లో 12 కాగ్ నివేదికలను సభా వేదికపై ఉంచారు, కొన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు విభాగాలను తీవ్రంగా దూషించారు. మోడీ యొక్క ప్రధాన పథకాలు, ముఖ్యంగా ఆరోగ్యం మరియు రోడ్ల నిర్మాణాలలో అక్రమాలను ఎత్తిచూపారు. భారతమాల పరియోజన ఫేజ్–1 అమలు కింద హైవే ప్రాజెక్టులపై కాగ్ నివేదిక ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్‌లో భారీ ఖర్చులను గుర్తించింది, ఎలివేటెడ్‌ను ఎంచుకోవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన కిలోమీటరుకు రూ. 18.20 కోట్లు ఖర్చు చేయగా, హర్యానా ప్రాంతంలో క్యారేజ్‌వే కిలోమీటరుకు రూ. 250.77 కోట్లకు పెరిగింది. ఆయుష్మాన్ భారత్–ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన యొక్క పనితీరు ఆడిట్ బీమా సెటిల్‌మెంట్ క్లెయిమ్‌లలో అవినీతిని వెల్లడించింది. డేటాబేస్‌లో 'మృత్యువు'గా చూపబడిన కొందరిపై లక్షలాది క్లెయిమ్‌లు కొనసాగుతున్నాయని తెలిపింది. అక్టోబర్ 11, 13 తేదీలలో రెండు నివేదికలను ప్రచురించడానికి ముందు పత్రికా సంస్థలు తమకు పంపిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకూడదని నిర్ణయించుకున్న కాగ్, ఆ తర్వాత అక్టోబర్ 13న కొన్ని కీలక కాగ్ అధికారుల బదిలీలపై వార్తాకథనాన్ని తెలియజేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు అనుబంధ విభాగాల పనితీరులో అవకతవకలను ఎత్తిచూపుతూ 12 నివేదికల ప్రచురణ తర్వాత 'అన్ని ఫీల్డ్ వర్క్‌లను నిలిపివేయండి' అనే మౌఖిక ఆదేశాల వార్తా కథనం నిరాధారమైనదిగా కాగ్ పేర్కొంది. కాగ్ ప్రకారం, "బదిలీ మరియు పోస్టింగ్‌ల వ్యవహారాలు పరిపాలనా సౌలభ్యానికి సంబంధించినవి . ఆడిట్ నివేదికలు సుదీర్ఘకాలం పాటు విస్తృతమైన బృందంచే తయారు చేయబడతాయి, వీటిలో ఫీల్డ్ వర్క్, సెంట్రల్ ప్రాసెసింగ్ అత్యున్నత స్థాయిలో ఖరారు చేయబడిన అధికారులు ఉన్నారు. సూచించిన ఆడిట్ రిపోర్టులు కూడా ఆమోదం పొందకముందే అనేక చేతుల్లోకి వెళ్ళాయి తరువాత శాసనసభలో ప్రవేశపెట్టబడ్డాయి. ఇంకా, సూచించబడిన రెండు నివేదికలు అత్యున్నత స్థాయిలో ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతికి సమర్పించబడ్డాయి పార్లమెంటు ముందు ఉంచబడ్డాయి అలాగే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ అవసరాలతో నడిచే సాధారణ బదిలీలకు అవకతవకలను ఆపాదించడం పూర్తిగా అసంబద్ధమని కాగ్ పేర్కొంది. ఆడిట్ నివేదికల సంఖ్య ప్రజలకు తెలియజేయాలి. గత 3 సంవత్సరాలలో 173 ఆడిట్ నివేదికల యొక్క ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని సాధించడం ద్వారా మంచి పరిణామం . 2022–23 (యూనియన్ మరియు స్టేట్స్). వీటిలో, 29 యూనియన్ ఆడిట్ నివేదికలు 78 రాష్ట్ర ఆడిట్ నివేదికలు 2022–23లో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలలో సమర్పించబడ్డాయి. 2022–23కి ముందు ఆమోదించబడిన వాటితో సహా సమర్పించబడిన మొత్తం నివేదికల సంఖ్య 183. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 43 ఆడిట్ నివేదికలను కాగ్ ఆమోదించింది.

**డా.యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# వెలుగులీనుతుండగా అంధయుగమెందుకు?




భారతదేశ చరిత్రలో సుమారు పన్నెండు వందల సంవత్సరాలు అంధయుగంగా చెపుతున్నారు. ఆ కాలం చరిత్ర తెలియడం లేదని భావం. కాని ప్రాచీన వ్మాయాన్ని గమనిస్తే ఇలా అంధయుగమని చెప్పవలసిన అవసరం లేదని తెలుస్తోంది. వ్యాసమహర్షి తండ్రి పరాశరుడు. ఆయన చెప్పిన విష్ణుపురాణం విషయ ప్రధానంగా ఉంటుంది. వర్ణనల వలన కలిగే విస్తరం దానిలో ఉండదు. ఇది మనకు చరిత్ర లభించే కాలానికి ముందునాటి మూడువేల సంవత్సరాలకు పైగా చరిత్రను చెబుతోంది.పురాణానికి ప్రధానంగా అయిదు లక్షణాలు ఉంటాయి. సర్గ, ప్రతిసర్గ, వంశం, మన్వంతరాలు, వంశానుచరితం. పురాణంలో విస్తృతంగా ఉండేవి దేశ పాలకుల వంశాలు, ఆ వంశాలలో బయలుదేరిన మహానుభావుల చరిత్రలు. పురాణాలను సూతులు చెప్పేవారు. వీరు రథాలు కూడా నడిపేవారు. పూర్వం పరిపాలకులకు వందులు, మాగధులు, సూతులు ఉండేవారు. వందులు ఆ పాలకుడు చేసిన ఘనకార్యాలు చెప్పేవాడు. మాగధులు అతని వంశంలోని గొప్పవారి గురించి చెప్పేవారు. సూతులు ఇతర రాజవంశాల గురించి చెప్పేవారు.విష్ణుపురాణంలో సూర్యవంశం, చంద్రవంశం, మగధవంశం మొదలయిన అనేక పాలక వంశాల గురించి ఉంది. మగధ వంశంలో జరాసంధుడు చాలా శక్తిమంతుడు, అతని తండ్రి బృహద్రథుడు. కాబట్టి ఇతని వంశం వారిని బార్హద్రథులు అంటారు. బృహద్రథునితో కలిపి ఈ వంశం వారు 23 మంది పాలించారు. జరాసంధుడు భీముని చేతిలో మరణించాడు. ఈ 23 మంది పేర్లు విష్ణుపురాణంలో ఉన్నాయి. వీరిలో చివరివాడు రిపుంజయుడు. ఇతని మంత్రి మునికుడు. అతడు రిపుంజయుని చంపి తన కొడుకు ప్రద్యోతుని సింహాసనంపై కూర్చోబెట్టాడు. ప్రద్యోత వంశం వారు అయిదుగురు. వీరి తరువాత శిశునాభ వంశం వారు పాలకులయ్యారు. వీరు పదిమంది. వీరిలో చివరివాడు మహానంది. ఈ మూడు వంశాల వారు 1050 సంవత్సరాలు పాలించారు. ఆ మహానందికి శూద్రస్త్రీ యందు జన్మించినవాడు మహాపద్మడు. ఇతనిని నందుడని కూడా అంటారు. ఇతని కుమారులు సుమాల్యుడు మొదలగువారు ఎనమండుగురు. మహాపద్మడు మొదలుకొని పరిపాలకులు శూద్రులు. మహాపద్మని, అతని సంతానాన్ని కలిపి నవనందులు అంటారు. వీరు నూటొక్క సంవత్సరాలు పరిపాలకులు. కౌటిల్యుడు ఈ వంశాన్ని సంహరింపజేసి చంద్రగుప్త మౌర్యునికి పట్టాభిషేకం చేశాడు. ఈ వంశం వారు పదిమంది. 137 సంవత్సరాలు పాలించారు. వీరిలో చివరివాడైన బృహద్రథుని అతని సేనాపతి పుష్యమిత్రుడు చంపి ప్రభువయ్యాడు. వీరిది శుంగ వంశం. ఈ వంశం వారు 110 సంవత్సరాలు పాలించారు.తరువాత కణ్వ వంశం వారు పాలకులయ్యారు. వీరు నలుగురు 45 సంవత్సరాలు పాలించారు. ఈ వంశంలో చివరివాడైన సుశర్మను అతని భృత్యుడు ఆంధ్రజాతీయుడు బలి పుచ్ఛకుడు చంపి తాను రాజయ్యాడు. బలిపుచ్ఛకుడి వంశానికి చెందిన పాతికమంది 456 సంవత్సరాలు పాలించారు. బృహద్రథుని దగ్గర నుంచి ఆంధ్రులలో చివరివాడైన సులోమాపి వరకు పాలకుల పేర్లను విష్ణుపురాణంలో పేర్కొన్నారు, వారి పాలనా కాలాన్నీ చెప్పారు. ఆంధ్రభృత్యులు, ఆభీరులు మొదలయిన వారు ఏడుగురు, గర్దభులు 10 మంది, యవనులు ఎనమండుగురు, తురుష్కులు 14 మంది, ముండులు 13 మంది, మౌనులు 11 మంది మొత్తంగా 1090 సంవత్సరాలు పాలించారు. వీరిలో మౌనులు పాలించిన కాలం 300 సంవత్సరాలు. తరువాత కైంకిలులు, యవనులు ప్రభువులయ్యారు. వీరికి పట్టాభిషేకాలు లేవు. వీరి సంతానం వింధ్యశక్తి, పురంజయుడు, రామచంద్రుడు, ధర్మవర్మ, నందనుడు, సునంది, నంది యశుడు, శుక్రుడు, ప్రవీరుడు 106 సంవత్సరాలు పాలకులు. వీరి కుమారులు 13 మంది. బాహ్లికులు ముగ్గురు, పుష్యమిత్రులు, పటుమిత్రులు, ఏకలులు ఏడుగురు, కోసల యందు ఆంధ్రులు ఏడుగురు పాలించారు. వీరే నైషధులు. విశ్వస్ఫాటికుడు అనే నాయకుడు కైవర్తులను, పటువులను, పుళిందులను, బ్రాహ్మణులను ప్రభువులుగా చేశాడు.పద్మావతీపురంలో తొమ్మిదిమంది నాగులు పరిపాలన చేశారు. గయ, గుప్తరాజ్యం, గంగాతీరం, ప్రయాగలను మాగధులు పాలించారు. కళ్గి, మహిష, మహేంద్ర, భౌమ దేశాలను గుహులు పాలించారు. నైషధ, నైమిషిక, కాలక, శక జనపదాలను మణిధాన్యక వంశం వారు, త్రైరాజ్య మూషిక జనపదాలను కనకులు, సౌరాష్ట్ర, అవంతి, శూద్ర, ఆభీర దేశాలనూ, నర్మద, మరుభూమి దేశాలనూ వ్రాత్య, ద్విజ, ఆభీర శూద్రులు పాలించారు. సినుతట, దావికోర్య, చంద్రభాగ, కాశ్మీర దేశాలను వ్రాత్య మ్లేచ్ఛ శూద్రాదులు పాలించారు. వీరంతా ఏకకాలంలో వేరు వేరు భూభాగాలను పాలించేవారు.పైన పేర్కొన్న వారిలో బృహద్రథుడు మొదలుకొని 39 మంది క్షత్రియులు పాలించారు. వారందరి పేర్ల జాబితాలున్నాయి. మహాపద్మడు మొదలుకొని 57 మంది పాలించారు. వీరందరి పేర్లూ ఉన్నాయి. వీరిలో నవనందులు, చంద్రగుప్త మౌర్యుని నుంచి బృహద్రథుని వరకు గల పదిమందీ శూద్ర ప్రభువులు. తరువాత శుంగులు పదిమంది, కాణ్వులు నలుగురు, ఆంధ్రరాజు బలి పుచ్ఛకుడు మొదలైన 25 మంది. వీరిలో చివరివాడు సులోమాపికి ముందున్నవాడు చంద్రశ్రీ. ఇతని దగ్గర చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు ఉండేవారు. ఈ చంద్రగుప్తుడు అలెగ్జాండరుతో మాట్లాడినవాడు. కానీ, భారతదేశ చరిత్రలో మౌర్యచంద్రగుప్తుడినీ, చంద్రశ్రీ దగ్గర ఉన్న చంద్రగుప్తుడినీ ఒకరిగానే లెక్కించారు. దీనివల్ల వీరిద్దరికీ నడుమ ఉన్న 48 మంది పాలనాకాలం అదృశ్యమయింది. ఈ కాలమంతా అంధయుగంలో చేరింది.బృహద్రథుని నుంచి 107 మంది పరిపాలకుల పేర్లు లభిస్తున్నాయి. వీరిలో అజాతశత్రువు, ఉదయనుడు, నవనందులు, చంద్రగుప్త మౌర్యుడు, బిందుసారుడు, అశోకవర్ధనుడు, శాతకర్ణి, పుష్యమిత్రుడు మొదలయిన వ్యక్తుల పేర్లు, కాణ్వులు, శుంగులు, ఆంధ్రభృత్యులు మొదలయిన గణనామాలు ఉన్నాయి. వ్యక్తులు కాకుండా వంశాలు, గణాల పేర్లు కూడా మనకీ గ్రంథంలో ఉన్నాయి.జరాసంధుని నుంచి ఈ పాలకుల పరిపాలనా కాలాలు, పరిపాలక వంశాల పాలనాకాలం కలిపితే సుమారు 3397 సంవత్సరాలు వస్తున్నాయి. గణాల పాలనాకాలం దీనికి అదనం. దీని తరువాత చరిత్ర మనకు లభిస్తున్నదే. ఐదువేల సంవత్సరాల కంటె ఎక్కువ కాలం నుండి లభిస్తున్న ఈ గ్రంథాన్ని ఎందరు రాశారో! కాబట్టి దీనిలో అక్షరదోషాలు, లేఖకుల భ్రమ ప్రమాదాలు లేవనలేము. అయినా వంశాలు, వంశానుచరితాలు పరంపరగా చెప్పడమే వృత్తిగా కలిగిన సూతుల నుండి లభించిన గ్రంథం కనుక లభించే మిగిలిన ప్రమాణాలతో సమన్వయించి వీటిని గ్రహించాలి. ఈ విషయంలో పరిశోధన జరిపి ఎక్కువ గ్రంథాలు ఏకీభవిస్తున్న విషయాలను గ్రహించాలి.

## శ్రీ ధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప దేవాలయంలో మహా అన్నదానం



మధిర రూరల్ అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో లడక బజారులో శ్రీ ధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప దేవాలయం నేటి నుండి డిసెంబర్ 27 వరకు దాతల సహకారంతో నిర్వహిస్తూ అనగా 64 రోజులు మాలాధారుల కు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు విజయవాడ వాస్తవ్యులు డాక్టర్ శ్రీ సనగళ్ల విజయ శ్రీనివాస్ స్రవంతి దంపతులు.వారికి వారి కుటుంబానికి శ్రీ స్వామి అయ్యప్ప ఆశీసులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర, శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం, మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన ఆలయ కమిటీ వారికి అభినందనలు తెలుపుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అర్చకులు అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు

# మేడిగడ్డలో లోపం ఎవరిది...?

వరంగల్, అక్టోబరు 25, :తెలంగాణ ప్రభుత్వం దాదాపు రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన వేంిగడ్డ(లక్ష్మీ) బ్యారేజీ? ప్రమాదంలో పడింది. బ్యారేజీ మూడో బ్లాక్?లోని పిల్లర్లు శనివారం రాత్రి కుంగిపోయాయి. దాదాపు 85 గేట్లు, 16 టీఎంసీల కెపాసిటీతో ఈ బ్యారేజీని నిర్మించగా.. 19, 20, 21 నెంబర్? పిల్లర్లు కుంగిపోయి గేట్ల నుంచి భారీ శబ్దం వచ్చింది. దీంతో అక్కడి సిబ్బంది అలర్ట్?అయి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. బ్యారేజీ మీదుగా తెలంగాణ, మహారాష్ట్ర మధ్య రాకపోకలు నిలిపేశారు. శనివారం రాత్రి వరకు బ్యారేజీలో దాదాపు 10 టీఎంసీల నీళ్లు ఉండగా.. ఇరిగేషన్? ఆఫీసర్లు అక్కడకు చేరుకుని గేట్లను ఎత్తి నీటికి ఖాళీ చేయడం ప్రారంభించారు. కాగా ఆదివారం ఉదయం ఇంజినీరింగ్? ఆఫీసర్లు కుంగుతున్న బ్యారేజీ పిల్లర్లను పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. నిర్మాణ లోపమా.. మరేదైనా కారణమా? అని విశ్లేషించే పనిలో పడ్డారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలను వివరిస్తూ హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్‌చీఫ్? జస్టిస్‌కు లేఖ రాశారు.మేడిగడ్డ ప్రమాదంపై అధికారికంగా స్పందించని అధికారులు.. వివరాలు వెల్లడించకుండా గోప్యత పాటిస్తున్నారు. బ్యారేజీ వద్దకు మీడియా, ప్రతిపక్ష నాయకులు వెళ్లకుండా పోలీస్? బందోబస్తు ఏర్పాటు చేశారు. అటువైపుగా ఎవరూ వెళ్లకుండా పోలీసులు కట్టుదిట్టంగా ఐరన్? గేట్?అమర్చారు. మీడియా, ప్రతిపక్షాలను అనుమతించకపోవడంతో బ్యారేజీ భద్రత విషయంలో అనుమానాలు బలపడుతున్నాయి

కుట్ర కోణం లో కంప్లయింట్

మేడిగడ్డ బ్యారేజీని కేంద్ర జలవనరుల శాఖ ప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ ప్రతినిధులు నిచ్చెనల ద్వారా కిందకు దిగి కుంగిన పిల్లర్లను పరిశీలించారు. సుమారు 2 గంటలకు పైగా అధికారులు పిల్లర్లను పరిశీలించారు. మేడిగడ్డ వంతెన కుంగిన ఘటనపై కేంద్ర జలశక్తి శాఖ ఆరుగురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో ఈ నిపుణుల కమిటీ మంగళవారం బ్యారేజ్‌ను పరిశీలించింది. 20వ పిల్లర్ వద్ద పగుళ్లకు కారణాలు, బ్యారేజ్ సేఫ్టీ, ప్రస్తుతం జరిగిన నష్టంపై కమిటీ అంచనా వేస్తుంది. ఈ ఘటనపై సమగ్ర పరిశీలన తర్వాత నిపుణుల కమిటీ కేంద్ర జలశక్తి శాఖకు నివేదిక అందించనుంది. కేంద్ర బృందం వెంట కాళేశ్వరం ఈఎన్సీ వెంకటేశ్వర్లు, ఎల్ అండ్ టీ ప్రతినిధులు ఉన్నారు.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడంతో డ్యామ్ లోని నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం బ్యారేజీలో నీటి మట్టం కనిష్ఠ స్థాయికి చేరింది. బ్యారేజ్ 57 గేట్ల ద్వారా 22,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడిచిపెట్టినట్లు అధికారులు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు శనివారం కొంతమేరకు కుంగిపోయాయి. బి-బ్లాకులోని 18, 19, 20, 21 పిల్లర్ల మధ్య ఉన్న వంతెన భారీ శబ్దంతో కుంగింది. దీంతో వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. మేడిగడ్డ బ్యారేజీ పొడవు 1.6 కిలోమీటర్లు కాగా, పిల్లర్లు కుంగిన ప్రదేశం మహారాష్ట్ర వైపు నుంచి 356 మీటర్ల సమీపంలో ఉందని అధికారులు తెలిపారు. కాంక్రీట్ నిర్మాణంతో ఉన్న పియర్ కుంగడంతోనే భారీ శబ్దం వచ్చిందని ఇంజినీర్లు అంటున్నారు. గోదావరిపై ఉన్న ఈ బ్యారేజీకి ఒకవైపు తెలంగాణ, మరోవైపు మహారాష్ట్ర ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వ అధికారులు బ్యారేజీ డిజైన్ చేసి ఇచ్చారని, దీనిని మా సంస్థ నిర్మించిందని ఎల్ అండ్ టీ తెలిపింది. వరద నీరు విడుదల సామర్థ్యం 28.25 లక్షలకు అనుగుణంగా డ్యామ్ నిర్మించామన్నారు. బ్యారేజీకి ఎటువంటి ప్రమాదం లేదని ఆ సంస్థ ప్రతినిధులు అంటున్నారు

## ఒక్క అవకాశం ఇవ్వండి నియోజవర్గ అభివృద్ధి బాధ్యత నాది: లింగాల కమల్ రాజ్



మధిర అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కొరకు ప్రచారంతో మండలం పరిధిలో రామచంద్రపురం గ్రామంలో ప్రజల్ని కలుస్తూ ఒక అవకాశం ఇవ్వండి నియోజకవర్గంలో అభివృద్ధి నాది అని లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూకెసిఆర్ పాలన పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తోంది. ప్రజలందరి సహకారంతో మధిర అసెంబ్లీపై గులాబీ జెండా ఎగరేస్తాం.మూడు సార్లు ఎమ్మెల్యే గా భట్టి విక్రమార్క మధిర కు చేసింది శూన్యం.మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే...అందులో కారు గుర్తుపై ఓటేసి మధిర ప్రజలు భాగస్వాములు అవ్వాలి మధిర మండలం రామచంద్రాపురం గ్రామం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన లింగాల కమల్ రాజు , పాల్గొన్న కొండబాల కోటేశ్వరరావు నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన లింగాల కమల్ రాజు వారి కుటుంబ సభ్యులుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు.బుధవారం నాడు మధిర మండలం రామచంద్రపురం గ్రామంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారుముందుగా నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి లింగాల కమల్ రాజు ప్రత్యేక పూజలు జరిపి అలానే ప్రచార వాహనాలకు వాహన పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యునిగా ఒక్క అవకాశం ఇవ్వాలని తద్వారా ప్రజలందరు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి విక్రమార్క మధిర అభివృద్ధి కోసం చేసింది శూన్యమని ఏనాడు భట్టి విక్రమార్క మధిర అభివృద్ధి కోసం ప్రభుత్వ పెద్దలను కానీ ప్రజా సమస్యలపై అధికారులను గాని కలిసిన సందర్భం లేదన్నారు.. మళ్లీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ నే అని అందులో మధుర ప్రజలు కూడా కారు గుర్తుపై ఓటేసి భాగస్వాములు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కొండ బాల కోటేశ్వరరావు రంగశెట్టి కోటేశ్వరరావు గుర్రం రామారావు అరిగి శ్రీను, ఎర్రశెట్టి అప్పారావు రావూరి రాము కృష్ణారెడ్డి పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిన్నటి దాకా... సెక్యూరిటీ... ఇవాళ కేబినెట్ హోదా

భువనేశ్వర్, అక్టోబరు 25, : అడుగులకు మడుగులొత్తే అధికారులను పాలకులు అందలం ఎక్కిస్తారనడానికి ఈ ఘటనే ఉదాహరణ. తనకు నమ్మినబంటు.. పదేళ్లుగా వ్యక్తిగత కార్యదర్శిగా ఓ ఐఏఎస్ అధికారి చేసిన సేవలను గుర్తించారో ఏమో.ఏకంగా రాష్ట్ర క్యాబినెట్ మంత్రి హోదా కల్పించారు ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్. నవీన్ పట్నాయక్‌కు పదేళ్ల పాటు వ్యక్తిగత కార్యదర్శిగా (ప్రైవేటు సెక్రటరీ) వీకే పాండియన్.. 2000 బ్యాచ్ ఒడిశా కేడర్ ఐఏఎస్ అధికారి. పాండియన్ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. ఆయన పదవీ విరమణకు సోమవారమే కేంద్రం ఆమోదం వేయగా.. మర్నాడే ఆయనకు క్యాబినెట్ హోదా పదవి కట్టబెడుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి. పాండియన్‌ను రాష్ట్ర క్యాబినెట్ మంత్రి ర్యాంకులో '5టీ' చైర్మన్‌గా నియమిస్తూ ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సురేంద్ర కుమార్ మంగళవారం ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ట్రాన్స్‌ఫార్మేషన్ ఇనిషియేటివ్, నబీన్ ఒడిశా పథకాలకు ఛైర్మన్‌గా నియమించారు. 2000 బ్యాచ్ ఒడిశా క్యాడర్‌కు చెందిన పాండియన్.. 2002లో కలహండి జిల్లా ధరమ్‌గఢ్ సబ్-కలెక్టర్‌గా కెరీర్ ప్రారంభించారు. అనంతరం 2005లో మయూర్భంజ్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. అక్కడ నుంచి 2007లో గంజాం కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. గంజాం కలెక్టర్‌గా ఉన్నప్పుడే నవీన్ పట్నాయక్‌కు పాండియన్ పనితీరు నచ్చింది. అప్పటి నుంచి నమ్మకస్తుడిగా ఉండటంతో 2011లో సీఎం ఆఫీసులో పోస్టింగ్ ఇచ్చారు. నవీన్ పట్నాయక్‌కు వ్యక్తిగత సహాయకుడిగా చేరారు.కాగా, ఇటీవలే ప్రభుత్వ హెలికాప్టర్‌లో పాండియన్ రాష్ట్రమంతా చుట్టిరావడం విమర్శలకు దారితీసింది. మోనర్కార్, శ్రీమందిర్ పరిక్రమ ప్రాజెక్ట్, బీజూ స్వాస్థ్య కల్యాణ్ యోజన (బీఎస్‌కేవై) తదితర కార్యక్రమాల రూపకల్పనలో పాండియన్ కీలకంగా పనిచేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో మార్పుల వెనుక ఆయన ఆలోచన ఉంది. అయితే, పాండియన్ తమ పార్టీలో చేరుతారని, ఆయన కీలక పదవిని సీఎం కట్టబెడతారని అధికార బీజేడీ వర్గాలు ఇటీవల వ్యాఖ్యానించడం గమనార్హం.తాజా పరిణామంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శలు గుప్పించారు. నిన్నటి దాకా అనధికారికంగా చేసింది, ఇప్పుడు అధికారికంగా మారిందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'పట్నాయక్ కనిపించని భూస్వామి కావడంతో ఒడిశాలో పరిస్థితి భిన్నంగా ఉంది.. ముఖ్య సహాయకుడు రాష్ట్ర సీఈవోగా వ్యవహరిస్తున్నాడు' అంటూ ట్వీట్ చేశారు. మరో కాంగ్రెస్ నేత, ఎంపీ సప్తగిరి ఉలాకా సైతం.. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు పాండియన్ సీఎం పగ్గాలు చేపట్టినా ఆశ్చర్య పడక్కర్లేదని అన్నారు.'ఒడిశాలో అధికార యంత్రాంగం అలాంటిది.. ఏం జరుగుతుందో ఎవరికీ అంతుబట్టడం లేదు.. కానీ ఎవరు నియంత్రిస్తున్నారో అందరికీ తెలుసు. మూడు రోజుల సెలవులైనా వీఆర్ఎస్‌ను ఆమోదించడం సూపర్ ఫాస్ట్' అని ట్విట్టర్‌లో విమర్శించారు.


## కాంగ్రెస్ పాలనలోనే పేదలకు అవినీతి లేని సంక్షేమ పథకాలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : కాంగ్రెస్ పాలనలోనే పేదలకు అవినీతి లేని సంక్షేమ పథకాలు, పేదలకు ఇండ్లు తాండూర్ లో నాలుగేండ్ల ఇవ్వని నాలుగేండ్లు ఇవన్నీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కెసిఆర్ మాయమాటలకు ఓట్లు వేసి మోసపోవద్దనితాండూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులుబి.మనోహర్ రెడ్డి అన్నారు. తాండూర్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని సర్పంచులు కౌన్సిలర్లు మండలాల్లో తాండూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని అన్నారు .గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లు ఇంటి నిర్మాణం మాట దళితులకు మూడెకరాల భూమి అన్నారు. ముఖ్యమంత్రి పోస్ట్ అన్నారు నిరుద్యోగ భృతి అన్నారు. దళిత బంద్ప్రసంగించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి పైరవీలు చేసేవారు నాయకులు కాదని వారు నాయకులు ఎదగా లేరని అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేశారు. ఆరుగ్యారెంటీ పథకాల గురించి ఆయన చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాజీ తాండూర్ బి ఆర్ ఎస్ మాజీఅధ్యక్షులు రావుపుమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేదల కోసం చేరుతున్నట్లు ఆయన తెలిపారు. తాండూర్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదరణ రోజురోజుకు పెరుగుతుందని ఎన్నికలో కాంగ్రెస్ విజయ డంక మోగించడం ఖాయమని అన్నారు. కౌన్సిలర్ నీరాజ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో రావడం సంతోషంగా ఉందని ప్రజల పేద ప్రజలకు సేవలు అందించడం కాంగ్రెస్ పార్టీలో పానం కలగడం సంతోషకర విషయమని ఆమె అన్నారు. భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీలో పేదలకు ఇల్లు ఇవ్వడం లేదని సంక్షేమ పథకాలు నీరుగారి పోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ తాండూర్ పట్లోళ్ల బాల్ రెడ్డి, అబ్దుల్ ఘని, బోయ రవి తదితరులు భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



















# ఉమ్మడి వరంగల్ పై కొనసాగుతున్న సందిగ్ధత

వరంగల్, అక్టోబరు 25, : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ అధిష్ఠానం.. మూడు స్థానాలను మాత్రం పెండింగ్ లో పెట్టింది. అందులో పరకాల, నర్సంపేట, ములుగు నియోజకవర్గాలుండగా.. ఆయా సెగ్మెంట్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ధీటుగా ఎవరిని ప్రకటిస్తారోననే చర్చ సాగుతోంది.బీజేపీ ఫస్ట్ లిస్ట్ పై పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ ప్రకాశ్ జావడేకర్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ దాదాపు మూడు రోజుల పాటు తీవ్ర కసరత్తు చేసింది. అనంతరం బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఆమోదంతో 52 మంది అభ్యర్థులను ఖరారు చేయగా.. అందులో తొమ్మిది మంది ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారే కావడం గమనార్హం. ఇందులో జనరల్ స్థానాలైన వరంగల్ ఈస్ట్ టికెట్ ను ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, వరంగల్ వెస్ట్ రావు పద్మ, జనగామ ఆరుట్ల దశమంత్ రెడ్డి, భూపాలపల్లి చందుపట్ల కీర్తిరెడ్డి, పాలకుర్తి లేగా రాంమోహన్ రెడ్డి, ఎస్సీ రిజర్వ్ అయిన స్టేషన్ ఘన్‌పూర్ డాక్టర్ గుండె విజయరామారావు, వర్ధన్నపేట కొండేటి శ్రీధర్, ఎస్టీ రిజర్వ్ అయిన మహబూబాబాద్ జాటోత్ హుస్సేన్ నాయక్, డోర్నకల్ భూక్య సంగీతకు కేటాయించారు. దీంతో టికెట్లు దక్కిన అభ్యర్థులు సంతోషంతో సంబరాలు చేసుకోగా.. టికెట్ ఆశలు పెట్టుకున్న మిగతా వాళ్లంతా నిరాశలో పడ్డారు. నర్సంపేట సెగ్మెంట్ లో సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యర్థిగా మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని బరిలో దించేందుకు బీజేపీ అధిష్టానం కసరత్తు చేసింది. కానీ అనూహ్యంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ లో చేరి బీజేపీ భారీ షాక్ ఇచ్చారు. పరకాలలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇదివరకు ఇదే స్థానం నుంచి బీజేపీ టికెట్ ఆశించిన యువ నేత గోగుల రాణాప్రతాప్ ను వివిధ కారణాలతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా నర్సంపేట నియోజకవర్గంలో పోటీలో నిలిచే నాయకులు లేకుండా పోయారు. కాగా వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యూత్ ఫైర్ బ్రాండ్ గా పేరున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని నర్సంపేట నుంచి బరిలో దించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. కానీ ఆయన నిరాకరించగా.. నెక్కొండ మండలానికి చెందిన ఓ మాజీ ఎంపీపీ పేరు పార్టీ నేతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. పరకాల నియోజకవర్గ టికెట్ ను ప్రజల డాక్టర్ గా పేరున్న డా.కాళీ ప్రసాద్, రెడ్ క్రాస్ చైర్మన్ గా ఉన్న డా. పెసరు విజయచందర్ రెడ్డి ఆశిస్తున్నారు. వైద్య సేవలందిస్తూ జనాల్లో మంచిపేరు సంపాదించడం, యూత్ లోనూ మంచి పట్టు ఉండటంతో టికెట్ డాక్టర్ కాళీ ప్రసాద్ కేనని అంతా భావించారు. అందులోనూ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు సన్నిహితుడిగా పేరున్న కాళీప్రసాద్ టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు కూడా ముమ్మరం చేశారు. కానీ ఫస్ట్ లిస్ట్ లో పేరు లేకపోవడంతో ఆయనా గందరగోళంలో పడ్డారు. ఇదిలాఉంటే బీసీ కోటాలో టికెట్ ఆయనకే దక్కే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక ములుగు సెగ్మెంట్ ను కూడా బీజేపీ పెండింగ్ లో పెట్టగా.. ఇక్కడ మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ కుమారుడు అజ్మీరా ప్రహ్లాద్ టికెట్ ఆశిస్తున్నారు. ఆయనతో పాటు బంజారా సామాజిక వర్గానికి చెందిన భూక్యా జవహర్ లాల్ కూడా బీజేపీ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. కాగా టికెట్ల కేటాయింపులో ఆచితూచీ వ్యవహరిస్తున్న బీజేపీ.. ఈ మూడు నియోజకవర్గాల్లో ఎవరిని ఫైనల్ చేస్తుందో చూడాలి.

## శాసన సభ్యునిగా అవకాశ మివ్వండి మధిర ను స్వర్ణయుగం చేస్తా: కమల్ రాజు



మధిర రూరల్ అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో రామచంద్రా పురం లోఎన్నికల ప్రచార సభలోవిలేకరుల సమావేశంలో లింగాల కమల్ రాజ్.నాకిచ్చిన జిల్లా పరిషత్ చైర్మన్ అవకాశం తోమధిర ను అభివృద్ధి చేశా.ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తేమధిర అబివృద్ధి నీ ముందుకు నడిపిస్తా.మధిర ఇంతకు ముందు శాసన సభ్యులు బొడిపూడి వేంకటేశ్వరరావు,శీలం సిద్ధారెడ్డి,కట్టా వెంకటనర్సయ్య,కొండబాల కోటేశ్వరరావు గారి లాంటి మహానుబావులనుఆదర్శంగా తీసుకొని మధిర ను అబివృద్ధి చేస్తా.దొర లను శాసన సభ్యులు గా ఎన్నుకుంటే సామాన్యులను పట్టించుకోరని,నన్ను గెలిపిస్తే సామాన్యులకు అందుబాటులో ఉంటూ మధిర నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఐదు రాష్ట్రాల్లోనూ సేమ్ సీన్



త్వరలో జరుగనున్న 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. పోలింగ్, ప్రచారం ఏమో గానీ టికెట్ల పంచాయితీ పార్టీలో చిచ్చు రాజేస్తోంది. ఈ టిక్కెట్ల వివాదం కేవలం ఒక పార్టీకి సంబంధించినది కాదు, దాదాపు అన్ని పార్టీల కథ. కానీ కాంగ్రెస్, బీజేపీలలో చాలా ఎక్కువ కనిపిస్తోంది. మధ్యప్రదేశ్‌లోనే కాకుండా రాజస్థాన్‌లోనూ టిక్కెట్ల పోరు కనిపిస్తోంది. ఇక్కడ కూడా టిక్కెట్ల రాకపోవడంపై ఆగ్రహించిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఆ పార్టీకి వ్యతిరేకంగా గళం విప్పారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ రెండూ దాదాపు అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను ప్రకటించాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉన్నప్పటికీ టికెట్‌పై పోరు కొనసాగుతోంది. టికెట్ పొందిన నేతలు సంబరాలతో ప్రచారంలో దూసుకుపోతుంటే. టికెట్ కోల్పోయిన ఆశావాహులు రోడ్డెక్కిన నిరసన గళం వినిపిస్తున్నారు. వీధుల్లో నిరసనల పర్వం మొదలైంది. చాలా చోట్ల మద్దతుదారులు దిష్టిబొమ్మలను దహనం చేశారు. తిరుగుబాటు కాంగ్రెస్‌లోనే ఉందని కాదు. కొన్ని సీట్లపై భారతీయ జనతా పార్టీలో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. ఇక్కడ, ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సొంత జిల్లా సెహోర్‌లోని అష్టా స్థానంలో బీజేపీలో అసమ్మతి రాజుకుంది. ఇక్కడి నుంచి ఎమ్మెల్యే రఘునాథ్ మాలవ్య టిక్కెట్టును పార్టీ రద్దు చేసింది. దీంతో మనస్తాపానికి గురైన రఘునాథ్ మాలవ్య తన మద్దతుదారుల ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు. అనేక స్థానాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ముగ్గురు మంత్రులు సహా 29 మంది ఎమ్మెల్యేల టిక్కెట్లను బీజేపీ రద్దు చేసింది. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌లో టిక్కెట్ల విషయంలో రచ్చ రాజస్థాన్‌లో బీజేపీకి అదే పరిస్థితి. రాజస్థాన్‌లో 124 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను బీజేపీ విడుదల చేసింది. ఇక్కడ దాదాపు 24 సీట్లపై వివాదం నెలకొంది. టిక్కెట్లు రద్దయిన వారి మద్దతుదారులు లేదా టికెట్ రాని అభ్యర్థులు పార్టీపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జైపూర్‌లోని విద్యాధర్ నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న నరపత్ సింగ్ రాజ్వీని చిత్తౌర్‌గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ పోటీకి దింపింది. రజ్వీకి టికెట్ రావడంతో చిత్తోర్‌గఢ్ సిట్టింగ్ ఎమ్మెల్యే చంద్రభాన్, ఆయన మద్దతుదారులు రెబల్స్‌గా మారారు. మూడు రోజులుగా చిత్తోర్ గఢ్ వీధుల్లో చంద్రభాన్ మద్దతుదారులు ఆందోళనలు చేస్తున్నారు. జైపూర్‌లోని విద్యాధర్ నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యే రజ్వీ స్థానంలో దియా కుమారికి టిక్కెట్టు ఇచ్చారు. దియా కుమారికి టికెట్ దక్కడంపై రజ్వీ మద్దతుదారులు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఉదయ్‌పూర్‌లో తారాచంద్ జైన్‌కు టికెట్ రావడంతో ఆగ్రహించిన నగర డిప్యూటీ మేయర్ పరాస్ సింఘ్వీ మద్దతుదారులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సమయంలో పరాస్ సింఘ్వీ తన మద్దతుదారుల మధ్య కూడా భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు టికెట్ కోతపై ఆగ్రహం వ్యక్తం చేసిన నేతల మద్దతుదారుల నుంచి రాజ్‌సమంద్ నుంచి భిల్వారా వరకు నిరసనలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. మధ్యప్రదేశ్‌లో తిరుగుబాటుతో ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్‌కు రాజస్థాన్‌లో కూడా కష్టాలు తగ్గేలా కనిపించడం లేదు. ఇక్కడ కూడా చాలా స్థానాల్లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌కు తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. టికెట్ పంపిణీ తర్వాత, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్ నాథ్‌పై గరిష్ట వ్యతిరేకత కనిపిస్తోంది. కోపంతో ఉన్న ఆశావాహులు కమలనాథ్ ఇంటి ముందు బలప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. షుజల్‌పూర్ నుంచి రాంవీర్ సిక్వార్ స్థానంలో యోగేంద్ర సింగ్ బంటీని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టాలన్నది ఇక్కడి ప్రజల డిమాండ్. వేలాదిగా తరలివచ్చిన జనం.. పెద్ద పార్టీ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలుగుతుందని హెచ్చరించారు. దీంతో అయా సీట్లపై నెలకొన్న ఉత్కంఠమధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో చాలా స్థానాల్లో తిరుగుబాటు ధ్వనులు కనిపిస్తున్నప్పటికీ, కొన్ని స్థానాల్లో మాత్రం పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. వీటిలో కొన్ని సీట్ల? గోవింద్‌పురా సీటు విషయంలో దిగ్విజయ్ సింగ్‌పై మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురుదాడికి దిగారు. ఇక్కడ, గోవింద్‌పురా నుండి దీప్తి సింగ్‌కు టికెట్ ఇవ్వాలని మహిళా కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ నుండి దిగ్విజయ్ సింగ్ మద్దతుదారుడు రవీంద్ర సాహును కాంగ్రెస్ పోటీకి దింపింది. రవీంద్ర సాహు ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్‌కు సన్నిహితుడని దీప్తి సింగ్ మద్దతుదారులు పేర్కొంటున్నారు. బద్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మురళీ మోర్వాల్ స్థానంలో రాజేంద్ర సింగ్ సోలంకీని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపింది. దీంతో మురళి మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురళి మద్దతుదారులు కమల్ నాథ్ ఇంటి వెలుపల నిప్పంటించుకోవడానికి ప్రయత్నించారు. ఇందులో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రతిపక్షం శాంతి ధరివాల్‌ది. కాంగ్రెస్ ఇప్పటి వరకు రెండు జాబితాల్లో 78 మంది పేర్లను ప్రకటించగా, ధరివాల్‌కు టికెట్ దక్కలేదు. కోపంతో ఉన్న ధరివాల్ ఇటీవల మీడియా సమావేశం పెట్టి.. ఏకంగా సోనియా గాంధీ తీరునే తప్పుబట్టారు. ఆయన ప్రకటన సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. రాజస్థాన్ కాంగ్రెస్‌లో సంక్షోభం తలెత్తినప్పుడు సీఎం అశోక్ గెహ్లాట్‌కు అనుకూలంగా నిలబడిన నాయకుడు శాంతి ధరివాల్. రాజస్థాన్‌లో ఉన్నది అశోక్ గెహ్లాట్ అని, మరెవరో కాదని ఆయన బహిరంగంగానే ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనాయకత్వంపై కూడా ధరివాల్ ప్రశ్నలు సంధించారు. ధరివాల్ పేరుపై సోనియా, రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# మరో దుబ్బాకగా గజ్వేల్




మెదక్, అక్టోబరు 25, : ఇద్దరూ రాజకీయంగా సమవుజ్జీలే. ప్రజలను తమ ప్రసంగాలతో కదిలించగల సత్తా ఉన్నవారే.. ఇద్దరిలో రాజకీయ నేపథ్యం వేరువేరుగా ఉన్నప్పటికీ స్వతహాగా ఎదిగిన వారే. అలాంటి ఆ నాయకులు ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో పోటీపడుతున్నారు. ఇది పోటీ అనేకంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వైరం అనుకోవచ్చు. ఇంతకీ ఎవరు ఆ వ్యక్తులు? వారి పోటీని మరో దుబ్బాక లాగా రాజకీయ విశ్లేషకులు ఎందుకు భావిస్తున్నారు. క్యాబినెట్ నుంచి అత్యంత అవమానకర రీతిలో తనను బర్తరఫ్ చేశారన్న కసితో, హుజూరాబాద్ ఉప ఎన్నికలో తనను ఓడించడానికి అధికార బలాన్ని, ధనబలాన్ని ప్రయోగించారన్న ఆగ్రహంతో రగిలిపోతూ.. కేసీఆర్‌పై పోటీ చేస్తానని చెబుతూ వస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ నిజమయ్యాయి. ఈటల మాటలకు విలువనిస్తూ భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం ఆయనకు హుజురాబాద్‌తో పాటు గజ్వేల్ అభ్యర్థిత్వాన్ని కూడా ఖరారు చేసింది. దీంతో.. గజ్వేల్ పోరు గరంగరంగా మారింది. ఎందుకంటే గజ్వేల్ నియోజకవర్గంతో ఈటల రాజేందర్‌కు 30 ఏళ్ల అనుబంధం ఉంది. 1994 నుంచి గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండలం శాఖారం, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో పౌల్ట్రీ వ్యాపారం చేస్తూ అక్కడి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పర్చుకున్నారాయన. గజ్వేల్, వర్గల్, ములుగు మండలాలకు చెందిన పలువురు బడా నాయకులతోనూ ఆయనకు సంబంధాలు ఉన్నాయి. 2002లో సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శ్రీ పార్థివేశ్వరాలయంలోనే ఆయన బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకుని పార్టీలో చేరారు. ఈ క్రమంలోనే ఆయనకు కేసీఆర్‌తో సాన్నిహిత్యం ఏర్పడింది. తెలంగాణ ఉద్యమంలో ఇద్దరూ కలిసి పనిచేశారు. కానీ, ఇప్పుడు వారిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండడంతో.. కేసీఆర్‌ను ఓడించాలని ఈటల సంకల్పించారు. ఇందుకు అనుగుణంగా ఇటీవల పలు దఫాలుగా గజ్వేల్‌కు చెందిన తన సన్నిహితులతో ఆయన చర్చించినట్లు తెలుస్తున్నది. గజ్వేల్ నుంచి పోటీచేస్తే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని తన వ్యక్తిగత సర్వేలో తేలడంతోనే ఈటల ఆ నియోజకవర్గంపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన పదిరోజుల క్రితం ఒకసారి, వారం రోజుల క్రితం మరోసారి.. కేసీఆర్‌పై తాను పోటీ చేయడం తథ్యమని తేల్చిచెప్పారు. సీఎం కేసీఆర్‌పై పోటీచేసి ఓడిస్తే.. రాష్ట్ర రాజకీయాల్లో తనకు తిరుగుండదని ఈటల భావిస్తున్నట్టు సమాచారం. అంతేకాక.. గజ్వేల్‌లో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుందన్న సెంటిమెంట్ కూడా ఈటల పోటీకి కారణంగా తెలుస్తోంది. గజ్వేల్‌లో గత రెండుసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీచేసిన వంటేరు ప్రతాప్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరిపోవడం.. కాంగ్రెస్ పార్టీ ఈసారి తన అభ్యర్థిగా తూంకుంట నర్సారెడ్డిని ప్రకటించడంతో ఈ దఫా ఎన్నికల్లో కేసీఆర్ విజయం నల్లేరు మీద నడకే బీఆర్ఎస్ నాయకులు భావించారు. సీఎం కేసీఆర్, నర్సారెడ్డి మధ్య పోటీ నామమాత్రమేనని భావించారు. కానీ, ఈటల రంగప్రవేశంతో గజ్వేల్ నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా హాట్‌టాపిక్‌గా మారిందని చెప్పవచ్చు. ఇటీవల బీఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు అసంతృప్త రాగం అందుకుని ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం, యువత బీజేపీ వైపు ఆసక్తిగా చూస్తుండడంతో.. సీఎం కేసీఆర్‌కు ఈటల రాజేందర్ గట్టి పోటీని ఇవ్వడం ఖాయంగా కనిపిస్తున్నది. గజ్వేల్ నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది. 1957లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి జేబీ ముత్యాలరావు గెలుపొందగా, 1967, 1972, 1978, 1989, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. 2014లో కేసీఆర్ గజ్వేల్ బరిలో నిలవగా, కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి మూడోస్థానంలో నిలిచారు. 2018లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన వంటేరు ప్రతా?పరెడ్డి సీఎం కేసీఆర్‌కు గట్టి పోటీని ఇచ్చినా ఓడిపోయారు.

# ఎలక్షన్స్... మూవీస్...

హైదరాబాద్, అక్టోబరు 25, : సినిమాకు అనేక అంశాలను ప్రభావితం చేసే శక్తి ఉంది. అయితే పాలిటిక్స్‌ను సైతం సినిమాలు ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తాయనడంలో సందేహం లేదు. ఇక తాజాగా తెరకెక్కుతున్న మూడు సినిమాలు పొలిటికల్ సర్కిల్స్ లో హాట్‌టాపిక్‌గా మారాయి. బీజేపీ తెలంగాణ నేత గూడూరు నారాయణ రెడ్డి నిర్మాతగా తెరకెక్కుతున్న 'రజాకర్' మూవీ ఇప్పటికే పాలిటిక్స్‌ను షేక్ చేసింది. ట్రైలర్ విడుదల తర్వాత ఈ మూవీపై మంత్రి కేటీఆర్ సైతం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇక, తెలంగాణ సాయుధ పోరాటంలో తెగువ, రజాకర్ల అకృత్యాలను ఈ సినిమాలో తెరకెక్కించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు మాత్రం ఆనాడు జరిగిన దారుణాలను ట్రైలర్ లో సూపర్ గా చూయించారని చెబుతుండగా, బీఆర్ఎస్ మాత్రం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదంటోంది. ఇక బీజేపీ మాత్రం ఈ మూవీతో తమకు ప్లస్ అవుతుందని భావిస్తోంది. ముస్లిం మత పెద్దలు మాత్రం ముస్లింలను బూచిగా చూపుతున్నారని ఫైర్ అవుతున్నారు. అదే ఎజెండాతో 'కశ్మీర్ ఫైల్స్', 'ది కేరళ స్టోరీ' తెరకెక్కించారని మండి పడుతున్నారు. ఏపీ చీఫ్ మినిస్టర్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎదుర్కొన్న కష్టాలు, పాలిటిక్స్‌లో ఆయన అనుసరించిన వ్యూహాలపై రామ్ గోపాల్ వర్మ 'వ్యూహం' సినిమాను తెరకెక్కించారు. ఇక ఈ మూవీలో చంద్రబాబు ఫెయిల్యూర్లను ఆర్జీవీ వెండితెరపై తెరకెక్కించారు. ఈ సినిమాకు వైసీపీ శ్రేణులు మద్దతు తెలుపుతుండగా.. టీడీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. గతంలో కూడా ఆర్జీవీ తీసిన 'లక్ష్మీస్ ఎన్టీఆర్', 'అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు' వంటి సినిమాలు వివాదస్పదమైన సంగతి తెలిసిందే. ఇక, వైసీపీకి మద్దతు తెలిపే ఆర్జీవీ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై తరచూ విరుచుకుపడుతుంటారు. ఈ నేపథ్యంలో ఈ మూవీలో సైతం వారి క్యారెక్టర్లను ఆర్జీవీ చేర్చారు. తెలంగాణ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ హీరోగా ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. బీజేపీ రాజకీయాలు, సనాతన ధర్మం మూలాలు, మతం, కరోనా వైరస్ బీజేపీ డీఎన్ఏ ఒకటే అని ఈ సినిమా ద్వారా సందేశం ఇవ్వనున్నారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అలాగే ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే అనుసరించాల్సిన విధానాలను ఈ సినిమాలో తెరకెక్కిస్తున్నారు. యువత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం యొక్క ఆవశ్యకను తెలుసుకునేలా ఈ మూవీని తీర్చిదిద్దుతున్నారు. ఇక, ఈ మూవీకి ఇంకా టైటిల్ ఫిక్స్ కాలేదు. మరి రానున్న ఎన్నికలపై ఈ మూడు సినిమాలు ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది ఆసక్తిగా మారింది.

## డిసెంబర్ 14 నుండి 17 వరకు జింఖానా గ్రౌండ్స్ లో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): లోక కళ్యాణం కోసం భాగ్యనగరంలో తొలిసారిగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం, వీధి పల్లెం మహోత్సవాన్ని డిసెంబర్ 14 నుండి 17 వరకు జింఖానా గ్రౌండ్స్ లో భద్రకాళి సమేత వీరభద్ర ఆరాధ్య జనసేవా వాహిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ్ కుమార్, ఆధ్యాత్మిక వేత్త ముదిగొండ శివ ప్రసాద్, సినీ నటుడు తనికెళ్ళ భరణి, విశ్రాంత ఐ ఎ ఎస్ ముక్తేశ్వర రావు, పాత్రికేయులు వల్లీశ్వర్, పౌరాణికులు బంగారయ్య శర్మ, ట్రస్ట్ సభ్యులు సుధాకర్ గుప్తా, కైలాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సినీ నటుడు తనికెళ్ళ భరణి మాట్లాడుతూ యావత్ ప్రజానీకం ఈతి భాధలు, కరువు కాటకాలు, అనారోగ్య సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి ఆపదలు రాకుండా లోక కళ్యాణం కోసం మహాశివుడి ఆజ్ఞగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 14 నుండి 17 వరకు నిర్వహించనున్నట్లు హోమాలు, పారాయణాలు, ప్రవచనాలతో పాటు రానున్న తరం కోసం చిన్న పిల్లలకు వీరభద్రుని వేషధారణలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించనుండడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రవచన కర్తలు, ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొంటున్నారని ప్రజలు దైవానుగ్రహం కోసం పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు

# మీ డబ్బులు సీజ్ చేశారా... అయితే ఇలా పొందండి

హైదరాబాద్, అక్టోబరు 25, :ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో పోలీసులు చేస్తున్న వాహనాల తనిఖీలు సామాన్యులకు చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఎన్నికల్లో పంపిణీకి రాజకీయ పార్టీలు డబ్బు తరలించే అవకాశాలున్న నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ వచ్చిన నాటి నుంచి రోడ్లపై తనిఖీలను ముమ్మరం చేశారు పోలీసులు. ప్రధానంగా కార్లతో పాటు అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగమే అయినా రూ.50 వేలకు మించిన నగదు, 10 గ్రాముల కంటే ఎక్కువ బంగారం దొరికితే సీజ్ చేయడం వ్యాపారులు, సామాన్యుల నిత్య కార్యకలాపాలకు సంకటంగా మారింది. ఎవరి



దగ్గరైనా రూ.50 వేలకు మించి నగదు దొరికితే పోలీసులు సీజ్ చేస్తున్నారు. అలాగే ఆ ఖరీదుకు మించి బంగారం దొరికినా వదలడం లేదు. ఆ నగదు లేక నగలకు సంబంధించిన ఆధారాలు చూపిస్తే ఓకే.. లేని పక్షంలో సీజ్ చేస్తున్నారు. అయితే అత్యవసర పనులపై డబ్బులు తీసుకెళ్లే వారికి ఇది ఇబ్బందిగా మారింది. వివాహాది శుభకార్యాలు, హాస్పిటల్ చెల్లింపులు, ఫీజులు కట్టేందుకు, గృహోపకరణాల కొనుగోలు వంటి అవసరాలకు డబ్బు తీసుకెళుతున్న సామాన్య ప్రజల వద్ద నుంచి డబ్బులు సీజ్ చేస్తున్న సందర్భాలు లేకపోలేదు. వ్యాపారులు తమ బిజినెస్ ముగించుకుని డబ్బును ఇంటికి తీసుకెళుతున్న సందర్భాల్లోనూ పోలీసులు సీజ్ చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి డబ్బుల్లో ప్రతి రూపాయికి లెక్క ఎలా చూపించగలమని వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. ఇలా సీజ్ చేసిన సొమ్మును ఎలా విడిపించుకోవాలో అర్థం కాని పరిస్థితిలో బాధితులు పోలీస్ స్టేషన్, తహసీల్దార్ ఆఫీస్, ఎన్నికల అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కాగా డబ్బు సీజ్ చేసిన తర్వాత లెక్కలు చూపినప్పటికీ ఆ డబ్బును తిరిగి అప్పగించే విషయంలో తమకు ఎలాంటి ఆదేశాలు లేవని అధికారులు చేతులెత్తేస్తున్న తీరుతో కొందరు జిల్లా కలెక్టర్ ను సైతం కలిసి మొర పెట్టుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటికి రూ.2.40 కోట్లను అధికారులు సీజ్ చేసి స్వాధీనం చేసుకోగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ. 3.10 కోట్లను సీజ్ చేశారు. ఈ మొత్తంలో 70 శాతం సొమ్ము సాధారణ ప్రజానీకం వద్ద సీజ్ చేసిందేనని అధికారులే అనధికారికంగా ఒప్పుకోవడం గమనార్హం. అయితే సీజ్ చేసిన నగదు, బంగారం తిరిగి పొందడానికి ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. రికవరీ చేసిన సామాన్యుల సొమ్మును తిరిగి ఇచ్చేందుకు ప్రతి జిల్లాలో గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోలీసుల వాహన తనిఖీల్లో సీజ్ చేసిన నగదు, బంగారం... గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌ను సంప్రదించి సరైన ఆధారాలు సమర్పిస్తే 48 గంటల్లోనే వాటిని తిరిగిచ్చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. అయితే సీజ్ చేసిన సొత్తు విలువ రూ.10 లక్షలలోపు మాత్రమే ఉండాలని ఎన్నికల సంఘం పేర్కొంది. అంతకు మించి విలువైన నగదు, బంగారం ఉంటే ఐటీ అధికారులకు వివరాలు అందించాలని సూచించింది.

# మళ్లీ కాంగ్రెస్ బస్సు యాత్ర

హైదరాబాద్, అక్టోబరు 25, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. దీంతో ప్రధాన పార్టీలన్నీ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ప్రజను ఆకట్టుకునేందుకు ఆరు హామీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. తొలివిడతలో 55 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఆ తర్వాత.. ఎన్నికల సంగ్రామంలో ఆపార్టీ అగ్రనేతలే రంగంలోకి దిగారు. తొలివిడత ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కాంగ్రెస్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ములుగు సహా మొత్తం 8 నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ మొత్తం మూడు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, రైతులు, మహిళలతో భేటీ అయ్యారు. రాహుల్ గాంధీ యాత్ర అనంతరం కాంగ్రెస్ లో ఫుల్ జోష్ నెలకొంది. ఈ క్రమంలో రాహుల్ రెండో విడత యాత్ర షెడ్యూల్ కూడా రెడీ అయింది. ఈనెల 28నుంచి కాంగ్రెస్ రెండో విడత బస్సు యాత్ర ప్రారంభం కానుంది. రాహుల్, ప్రియాంకతోపాటు ఈసారి సిద్ధరామయ్య కూడా హాజరుకానున్నారు. 28, 29 తేదీల్లో కర్నాటక సీఎం సిద్ధరామయ్య ప్రచారం చేస్తారు. 30, 31 తేదీల్లో ప్రియాంక గాంధీ బస్సు యాత్రలో పాల్గొననున్నారు. నవంబర్ 1 నుంచి 5 వరకు రాహుల్‌గాంధీ బస్సు యాత్ర నిర్వహించనున్నారు. రాహుల్ రెండో విడత బస్సు యాత్ర.. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో బస్సు యాత్ర సాగేలా టీపీసీసీ ప్లాన్ చేసింది. మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో రాహుల్ పర్యటించేలా ప్లాన్ చేశారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ పార్టీ రెండో విడత అభ్యర్థుల ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. వామపక్షాలతో పొత్తు విషయంపై తుది దశ చర్చలు జరగుతున్నాయి. సీపీఐ, సీపీఎం సీట్లు ఫిక్స్ అయిన మరుక్షణమే కాంగ్రెస్ రెండో జాబితాను అధిష్టానం ప్రకటించనుంది. మిగతా సీట్లలో అభ్యర్థులందరినీ ఒకేసారి కాంగ్రెస్ పార్టీ ప్రకటించనుంది.

## మధిర టౌన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్



మధిర అక్టోబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీపరిధిలో సీసీఎస్ ఏసీపీ రవి ఆధ్వర్యంలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ బలగాల ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో సిఐ వసంతకుమార్ ఎస్సైలు పాల్గొన్నారు.

# పరకాల కాంగ్రెస్ లో నాలుగు గ్రూపులు

వరంగల్, అక్టోబరు 25, :అధికారమే లక్ష్యంగా ఏకతాటిపైకి వచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. కర్నాటక ఎన్నికల్లో వచ్చిన జోష్‌తో తెలంగాణలోనూ సత్తా చాటాలని చూస్తోంది. ప్పటికే మొదటి విడత అభ్యర్థుల జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రెండో జాబితా విడుదల కోసం మేధో మథనం చేస్తుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఢిల్లీ స్థాయిలో కసరత్తు జరుగుతుంది. గెలుపు గుర్రాలను మాత్రమే బరిలో దింపేలా ప్లాన్ చేస్తోంది. అంతే ధీటుగా అసమ్మతి నేతలను దారికి తెచ్చుకునేందుకు బుజ్జగింపులు వేగవంతం చేస్తోంది. కొన్ని నియోజక వర్గాల్లో కొత్త నేతల ఎంట్రీతో టిక్కెట్ ఫైట్ ఆసక్తికర చర్చగా మారింది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పరకాల నియోజకవర్గం నుండి నలుగురు నాయకులు టిక్కెట్ రేసులో డీ అంటే ఢీ అనుకుంటున్నారు. ఇప్పటికే ఇద్దరు పాత నాయకులు మీసాలు మెలేసుకుంటుంటే.. తాజాగా మరో ఇద్దరు కొత్త నాయకుల ఎంట్రీతో టీ కప్పులో తుఫాన్ వాతావరణం నెలకొంది. టిక్కెట్ రేసులో ఎవరికి వారు తగ్గేదే లే అంటున్నారు. గత కొద్ది రోజులుగా మాజీ ఓఎల కొండా మురళి నియోజక వర్గ ఇంచార్జ్ ఇనుగల వెంకట్రామిరెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. గతంలో కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు దిగాయి. అందులో భాగంగా పరకాలలో స్థానిక కాంగ్రెస్ నేతలు సత్యాగ్రహ దీక్షకు దిగారు. అయితే కొండా సురేఖ, ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి వర్గీయుల మధ్య ఈ సందర్భంగా విభేదాలు బయటపడ్డాయి. ఇరు వర్గాలు బహిరంగంగానే బాహాబాహీకి దిగాయి. అప్పటి నుంచి రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ ఇద్దరు నాయకులు పరకాల టిక్కెట్ కోసం ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పారు. ఈ ఇద్దరు నేతలు ఎవరికీ వారు టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. తాజాగా మరో ఇద్దరు కొత్త నేతలు ఎంట్రీ ఇచ్చారు. టిక్కెట్ మాకే అనే ధీమాతో ఉన్నారు. అన్ని హామీలతో పార్టీ కండువా కప్పుకున్నామని అప్పుడే కార్యకర్తలను ఏకం చేసే పనిలో పడ్డారు. వారిలో ఈ మధ్యే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ మావోయిస్ట్ జాగర్ల అశోక్ అలియాస్ ఐతు ఈ ఇద్దరు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు...దీంతో పరకాల టిక్కెట్‌ను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ.. ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని యోచిస్తోంది. నర్సంపేట నుండి గతంలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన రేవూరి ప్రకాశ్ రెడ్డి గతంలో భారతీయ జనతా పార్టీ చేరిపోయారు. తెలంగాణ ఎన్నికల సమయంలో మారిన రాజకీయ పరిణామాలతో బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పటికే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం పరకాల టిక్కెట్ ఆఫర్ చేసినట్లు సమాచారం.. ఇక గాజర్ల అశోక్ అలియాస్ ఐతుకు కూడా ఈ ప్రాంతంలో మంచి పట్టుంది. బీసీ నేత, ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం. ములుగు సీతక్క తరహాలోనే పరకాల నుండి మాజీ మావోయిస్టును బరిలోకి దింపడం వర్కవుట్ అవుతుందని కాంగ్రెస్ అధిష్టానం బావిస్తుంది. టిక్కెట్ మాట దేవడెరుగు నలుగురు నేతలు తలోదారి పట్టడంతో పరకాలలో కాంగ్రెస్ నాలుగు ముక్కలైందని ద్వితీయ శ్రేణి క్యాడర్ తల పట్లు పట్టుకుంటున్నారు. పరకాల నియోజకవర్గంలో గెలుపు కోసం కసరత్తు చేస్తున్న పార్టీ నాయకత్వం ఈ ఆ అసంతృప్తి నేతలను ఎలా సంతృప్తి పరుస్తుందో చూడాలి?

# టీ బీజేపీ మంటలు ఆరేదెలా...?

హైదరాబాద్, అక్టోబరు 25, :తెలంగాణ బీజేపీ తొలి జాబితా ప్రకటన తర్వాత అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతల సంఖ్య పెరుగుతోంది. వలస వచ్చిన నేతలకే ప్రాధాన్యం ఇచ్చారని పార్టీ నేతలు అసతృప్తి వ్యక్తం చే?తున్నారు. టికెట్లు దక్కని ఆశావాహులు సైలెంట్ అవుతున్నారు. కొంత మంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటిస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఏనుగుల రాకేశ్ రెడ్డి తనకే టికెట్ వస్తుందని గంపెడాశలు పెట్టుకున్నారు. నియోజకవర్గానికి పరిమితమై క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. తీరా ఇప్పుడు ఆ స్థానాన్ని రావు పద్మకు కేటాయించారు. పార్టీ నాయకత్వంపై ఆయన అనుచరులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మానకొండూరులో పార్టీ సీనియర్ నేత శంకర్‌కు కాకుండా ఇటీవల కొత్తగా చేరిన ఆరెపల్లి మోహన్‌కు పార్టీ టికెట్ కేటాయించింది. రామగుండంలో ఇటీవల చేరిన జెడ్పీటీసీ కందుల సంధ్యారాణికి టికెట్ ఇచ్చింది. గోషామహల్ టికెట్ కేటాయిస్తామనే బలమైన హామీతోనే విక్రమ్‌గౌడ్ హస్తం పార్టీని వీడి కమలం గూటికి చేరారు. రాజాసింగ్‌పై వేటు, తదనంతర పరిణామాలతో క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తున్నారు. తీరా తొలిజాబితాలో ఆయన స్థానంలో రాజాసింగ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. దీనిపై ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ముథోల్ టికెట్ రాకపోవడంతో నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవికి రమాదేవి రాజీనామా చేశారు. కన్న తల్లి లాంటి పార్టీ తనకు అన్యాయం చేసిందని బోరున విలపించారు. అలాగే నందీశ్వర్‌గౌడ్‌కు పటాన్‌చెరు టిక్కెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న 8 మంది మండల, డివిజన్ ??బీజేపీ అధ్యక్షులు పటాన్‌చెరు అభ్యర్థిపై పునరాలోచన చేయాలని పార్టీ అధిష్టానానికి అల్టిమేటం ఇచ్చారు. నిజామాబాద్ అర్బన్ నుంచి మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణకు బీజేపీ మొండిచేయి చూపించింది. ఆ స్థానం నుంచి ఎంపీ అర్వింద్ సూచించిన ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాకు సీటిచ్చింది. అర్వింద్‌పై లక్ష్మీనారాయణ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మెదట జాబితాలో తన పేరు లేకపోవడంపై బీజేపీ సీనియర్ నేత, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిత్వం ప్రకటన బీజేపీకి కొరకరాని కొయ్యగా మారింది. తనకు కచ్చితంగా ఆ సీటు కేటాయించాలని డీకే అరుణ పట్టుబడుతున్నారు. జాతీయ నాయకత్వం మాత్రం ఆ సీటును మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డికి ఇవ్వాలనే ఆలోచనలో ఉంది. దీనికి ఆయన సముఖంగా లేరు. తన కొడుక్కి ఆ సీటు ఇస్తే కచ్చితంగా గెలిపించుకుని వస్తానని చెబుతున్నారు. దీంతో ఎటూ తేల్చుకోలేక ఎన్నికల కమిటీ ఆ నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని తాత్కాలికంగా పక్కనపెట్టేసిందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే.. రెండో జాబితా తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందోనని బీజేపీ నేతలు కంగారు పడుతున్నారు.

# ఆచరణకు దూరంగా ఉదయ్ పూర్ డిక్లరేషన్

జైపూర్, అక్టోబరు25, :కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు టిక్కెట్లు దక్కకపోవడంతో తమలో తాము మదనపడుతున్నారు. తమకు టికెట్లు దక్కే అవకాశం లేక పోవడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పన్నెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను రెండు ఎస్సీ, ఒక ఎస్టీ రిజర్వుడు స్థానాలు ఉన్నాయి. రిజర్వుడు స్థానాలు మినహా మిగిలిన తొమ్మిది నియోజకవర్గాలకు నాలుగు అసెంబ్లీ టికెట్లు బీసీలకు



ఇవ్వాల్సి ఉన్నా.. ఇప్పటి వరకు ఒక్క టికెట్ మాత్రమే ఇవ్వగా.. ఇక మరో టికెట్ ఇచ్చే అవకాశం ఏ మాత్రం లేకపోవడంతో ఉదయ్ పూర్ డిక్లరేషన్ ఉత్తదేనా అని ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు లోక్ సభా స్థానాల పరిధిలో నాలుగు అసెంబ్లీ సీట్లు బీసీలకు దక్కాల్సి ఉంది. తెలంగాణ శాసన సభ ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి కాంగ్రెస్ నాయకత్వం ఉదయ్ పూర్ డిక్లరేషన్ అంటూ ఊదరగొట్టింది. టికెట్ల కేటాయింపులో కచ్చింతగా ఈ డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతామని ప్రకటించారు. టీ పీసీసీ నాయకత్వం కూడా పదే పదే ఈ విషయం గురించి చర్చించింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను రెండు లోక్‌సభ నియోజక వర్గాలు నల్గొండ, భువనగిరి ఉన్నాయి. జనగామ, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాలు భువనగిరి ఎంపీ స్థానం పరిధిలో ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ అంశానికే పరిమితమై మాట్లాడుకున్నా.. తుంగతుర్తి (ఎస్సీ), నకిరేకల్ (ఎస్సీ), దేవరకొండ (ఎస్టీ) నియోజకవర్గాలను మినహాస్తే..మిగిలిన ఆలేరు, భువనగిరి, మునుగోడు, నాగార్జున సాగర్, మిర్యాలగూడ, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట, నల్గొండ నియోజకవర్గాలు జనరల్ స్థానాలుగా ఉన్నాయి .భువనగిరి ఎంపీ పరిధిలోని జనగామ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలు కూడా జనరల్ స్థానాలే. ఇవి మొత్తం కలిపితే 11 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఉదయ్ పూర్ డిక్లరేషన్ మేరకు ఒక లోక్ సభా స్థానం పరిధిలో రెండేసి నియోజకవర్గాల చొప్పున నాలుగు సీట్లు బీసీలకు కేటాయించాల్సి ఉన్నా ఆ పరిస్థితులు కనిపించడం లేదు.నాలుగు టికెట్లు దక్కాల్సిన చోట ఇప్పటి వరకు బీసీలకు ఇచ్చింది ఒక్కటే సీటు కావడం గమనార్హం. భువనగిరి ఎంపీ పరిధిలోని ఆలేరు స్థానాన్ని యాదవ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్య యాదవ్ కు కేటాయించారు.జనగామ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డిలకు టికెట్లు దక్కే అవకాశం ఉంది. జనగామలో బీసీ సామాజిక వర్గానికి చెందిన టీపీసీసీ మాజీ చీఫ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తనకు టికెట్ దక్కదన్న రూఢికి వచ్చాకే సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.ఇక, భువనగిరిలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు సీపీఐకి లేదా పార్టీ పోటీ చేస్తే చలమల్ల క్రిష్ణారెడ్డి, మిర్యాలగూడెం సీపీఎం కు లేదా.. బత్తుల లక్ష్మారెడ్డికి, సూర్యాపేలో ఆర్.దామోదర్ రెడ్డి, లేదా పటేల్ రమేష్ రెడ్డి లకు టికెట్లు దక్కే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో ఇక బీసీలకు ఇవ్వడానికి స్థానాలే లేవు.మునుగోడు నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన పున్న కైలాస్ నేత టికెట్ అడుగుతున్నారు. నల్లగొండ నుంచి తండు సైదులు గౌడ్ ఆశించినా ఇప్పటికే భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. అంటే.. రిజర్వుడు స్థానాలు పోను, ఆలేరు మినహా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏ నియోజకవర్గంలో కూడా బీసీ వర్గానికి టికెట్ కేటాయించే అవకాశం నూరు శాతం కనిపించడం లేదు. ఈ కారణంగానే ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు కావడం లేదని, కాంగ్రెస్ బీసీలకు మొండి చేయి చూపించిందన్న విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితులను గమనించి బీసీ వర్గానికి చెందిన నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ సైతం శనివారం బీఆర్ఎస్ లో చేరిపోయారు. ఆయన నల్గొండ టికెట్ కోసం దరఖాస్తు చేశారు. ఆయనే కాకుండా నల్గొండ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి సైతం దరఖాస్తు చేశారు. బీసీ వర్గాల నుంచి టికెట్లు కోరిన వారి సంఖ్య ఎక్కువే ఉన్నా.. వచ్చింది మాత్రం ఒక్కటే అని, సీట్లన్నీ రెడ్డి సామాజిక వర్గానికే వెళుతున్నాయని పేర్కొంటున్నారు.

# సృజనాత్మకతకు కళలు దోహదపడతాయి : గీతా భాస్కర్

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): చిన్నారులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కళలు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రముఖ విజువల్ ఆర్ట్స్ ఉపాధ్యాయురాలు సినీనటి గీతా భాస్కర్ పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిన్నారులకు డ్రాయింగ్ క్లాస్ వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. పాఠశాలలో డ్రాయింగ్ తరగతులు మొక్కుబడిగా స్వాగతం విచారకరమని అన్నారు. ప్రతి చిన్నారులు అంతర్లీనంగా సృజనాత్మకత దానిని వెలికి తీయడంలో డ్రాయింగ్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఇండియా ఫైన్ ఆర్ట్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా ప్రత్యేక కోర్సును రూపొందించినట్లు తెలిపారు. ఆరు నెలల పాటు సాగే ఈ కోర్స్ తో పిల్లల్లోని భావాలను గుర్తించి ఆయా రంగాల్లో ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలుగుతారని చెప్పారు. ప్రతి పాఠశాలలో డ్రాయింగ్ తరగతి నీ పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు.



## కొత్త ప్రయాణం మొదలైంది : రాధిక




1978 లో భారతీరాజా దర్శకత్వంలో వచ్చిన సినిమా తో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన రాధిక దాదాపుగా అయిదు దశాబ్దాల సినీ కెరీర్ లో వెనక్కి తిరిగి చూసుకోకుండా కంటిన్యూగా సినిమాలు చేస్తూనే వస్తున్నారు. హీరోయిన్ గా సినిమాలు చేసిన సమయంలో ఆమె కు ఆ భాష, ఈ భాష అనే బేధం లేకుండా వరుసగా అన్ని భాషల నుంచి సినిమా ఆఫర్లు వచ్చేవి. హీరోయిన్ గా కెరీర్ ముగిసిన వెంటనే తన ఇమేజ్ కు తగ్గట్లుగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా పాత్రలు ఎంపిక చేసుకుంటూ కెరీర్ లో ముందుకు వెళ్లింది. ఇక సెకండ్ ఇన్నింగ్స్ లో రాధిక పోషించిన పాత్రలు, ఆమె చేసిన సినిమాలు ఈతరం ప్రేక్షకులకు కూడా ఆమెను చేరువ చేశాయి అనడంలో సందేహం లేదు. ఇప్పుడు రాధిక కెరీర్ లో కొత్త జర్నీ మొదలైంది. తన కొత్త ప్రయాణం గురించి సోషల్ మీడియా ద్వారా ఆనందంగా చెబుతూ అందుకు సహకరించిన తన భర్తకు కృతజ్ఞతలు తెలియజేసింది. మొదటి సారి విదేశీ భాష సినిమాలో నటిస్తున్నట్లుగా రాధిక స్వయంగా సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఫ్రెంచ్ సినిమా షూటింగ్ లో పాల్గొన్న ఫోటోలను కూడా ఆమె షేర్ చేసి తన సంతోషాన్ని పంచుకుంది. సోషల్ మీడియాలో రాధిక స్పందిస్తూ... నా సినీ జీవితంలో కొత్త ప్రయాణం మొదలైంది. ఫ్రెంచ్ సినిమాలో ఇప్పుడు నేను నటిస్తున్నాను. తొలి రోజు షూటింగ్ లో పాల్గొన్నాను. ఈ అనుభూతి చాలా కొత్తగా ఉంది. తన జర్నీ ఇక్కడి వరకు రావడం లో సహకరించిన నా భర్త శరత్ కుమార్ కి కృతజ్ఞతలు. ఆయన ప్రోత్సాహంతోనే ఇక్కడి వరకు వచ్చానంటూ రాధిక పేర్కొంది.

## రవితేజ - గోపీచంద్ మలినేని మూవీలో కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్




మాస్ మహారాజా రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తాజాగా ఒక మూవీ రూపొందనున్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ వారు గ్రాండ్ లెవెల్లో నిర్మించనున్న ఈ మూవీకి థమన్ సంగీతం అందించనున్నారు. ఇక నేడు ఈమూవీ నుండి వరుసగా అప్ డేట్స్ రానుండగా ప్రముఖ కోలీవుడ్ వెర్సటైల్ సెల్వరాఘవన్ ని ఇందులో ఒక ముఖ్య పాత్రకి ఎంపిక చేసినట్లు మేకర్స్ కొద్దిసేపటి క్రితం అఫీషియల్ గా అనౌన్స్ చేసారు. పలు కోలీవుడ్ సినిమాల్లో తన అద్భుత నటనతో ఆకట్టుకున్న సెల్వరాఘవన్ ఈ మూవీలో చేయనున్న పాత్ర చాలా కాలం పాటు గుర్తుండిపోతుందని అంటోంది యూనిట్. ఇంకా ఈ మూవీలో నటించనున్న ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ అనౌన్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో రవితేజ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో వచ్చిన డాన్ శ్రీను, బలుపు, క్రాక్ సినిమాలు మూడు కూడా మంచి సక్సెస్ అందుకోవడంతో నాలుగవ సారి వీరు కలిసి చేస్తున్న ఈ క్రేజీ కాంబో మూవీ పై అందరిలో మంచి అంచనాలు ఉన్నాయి. కాగా మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ మూవీ తెరకెక్కుందట,

## ఆ హిందీ సినిమాకు రాజుగారి అండ



షారుఖ్ ఖాన్ హీరోగా రాజ్ కుమార్ హిరాణీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ డుంకీ. ఈ సినిమాలో తాప్సి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే పఠాన్, జవాన్ సినిమాలతో రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ ని షారుఖ్ తన ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు డుంకీతో హ్యాట్రిక్ కొట్టాలనే ప్రయత్నంలో ఉన్నారు. అయితే డుంకీకి ఇప్పుడు సలార్ రూపంలో పెద్ద ప్రమాదం పొంచి ఉంది. డార్లింగ్ ప్రభాస్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తోన్న సలార్ మూవీ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. డుంకీ ఒక రోజు ముందుగా డిసెంబర్ 21న రిలీజ్ కానుంది. ఈ సినిమాని హిందీతో పాటు తెలుగు, తమిళ్ భాషలలో కూడా రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. బాహుబలి2 తర్వాత ప్రభాస్ కి సాలిడ్ సక్సెస్ అయితే ఇప్పటి వరకు రాలేదు. చేసిన మూడు సినిమాల లో రెండు డిజాస్టర్, సాహో మాత్రం ఎవరేజ్ అయ్యింది. అయితే సలార్ మాత్రం కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందనే నమ్మకం తో ఉన్నారు. కేజీఎఫ్ చాప్టర్ 2 తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి రాబోతున్న మూవీ కావడంతో హైఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి. దేశ వ్యాప్తంగా సలార్ మూవీ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. దీంతో డుంకీ ఎట్టి పరిస్థితిలో సలార్ మూవీని తట్టుకొని నిలబడలేదని అందరూ భావించారు. సలార్ మూవీని తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. హిందీ సినిమాలకి నైజాంలో ఎక్కువ మార్కెట్ ఉంటుంది. ఇప్పుడు డుంకీ నైజాం రైట్స్ ని దిల్ రాజు సొంతం చేసుకున్నారని తెలుస్తోంది. దిల్ రాజు చేతిలో సినిమా పడితే కచ్చితంగా సాలిడ్ గా థియేటర్స్ డుంకీ మూవీకి దొరుకుతాయి. సలార్ సినిమాతో పోటీ పడటానికి ఛాన్స్ దొరుకుతుంది. రైట్స్ ఏ లెక్కల ప్రకారం దిల్ రాజు దక్కించుకున్నారు అనేది బయటకి తెలియదు కాని అతని చేతుల మీదుగా నైజాంలో రిలీజ్ కావడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. సలార్ కంటే ఒక రోజు ముందుగా డుంకీ రిలీజ్ అవుతోంది కాబట్టి ఓపెనింగ్స్ కి ఎలాంటి ఇబ్బంది ఉండదు. అయితే డిసెంబర్ 22న సలార్ మూవీ హిట్ అయితే మాత్రం డుంకీ మూవీకి కలెక్షన్స్ పరంగా చాలా ఎఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు.

## 'కృష్ణ' కాంబో రిపీట్.. మాస్ కి పండుగే



కొన్ని సినిమాలను ప్రేక్షకులు అంత ఈజీగా మర్చిపోరు. అలా మర్చిపోలేని రవితేజ సినిమాల్లో 'కృష్ణ' ఒకటి అనడంలో సందేహం లేదు. రవితేజ లోని మాస్ యాంగిల్ ను ఎంత వరకు చూపించవచ్చో అంత వరకు చూపించిన దర్శకుడు వివి వినాయక్ ఆ సినిమా తో సూపర్ హిట్ ని అందుకున్నాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన కృష్ణ మూవీ ఓ మాస్ బ్లాక్ బస్టర్ గా అప్పట్లో నిలిచింది. రవితేజ, వినాయక్ కాంబోలో గతంలో మళ్లీ సినిమా రావాల్సి ఉన్నా కూడా ఇద్దరూ కూడా కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఉండటంతో కొత్త సినిమా కు ఛాన్స్ రాలేదు. వినాయక్ ఈ మధ్య కాలంలో దర్శకుడిగా పూర్తిగా విఫలం అయ్యాడు అంటూ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఖైదీ నెం.150 సినిమా తర్వాత ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ విజయాన్ని అందుకోలేదు. వినాయక్ తాజా చిత్రం హిందీ 'చత్రపతి' మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా నమ్మకం వ్యక్తం చేశారు. కానీ ఆ సినిమా గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అన్నట్టు కొందరు ట్రోల్స్ చేస్తున్నారు. ఆ సినిమా ఫలితం ఏంటో ఇప్పటికే తేలిపోయింది. ఇక వినాయక్ సినిమాలను వదిలేస్తాడేమో అని అంతా అనుకుంటున్నారు. బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడ్డా కూడా వినాయక్ కి ఇండస్ట్రీ లో మంచి పేరు ఉంది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు హీరో లు సిద్ధంగానే ఉంటారు. అయితే మంచి కథ ను పట్టడంలో వినాయక్ విఫలం అవుతున్నాడు. ఎట్టకేలకు ఓ మంచి కథ తో రవితేజ ను సంప్రదించడం.. ఆయన ఓకే చెప్పడం జరిగిపోయిందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. రవితేజ ఈ మధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ సినిమా లు చేస్తున్నాడు. సినిమా ఫలితం తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తున్న రవితేజ తన ప్రస్తుత సినిమా లు ఒక కొలిక్కి వచ్చిన తర్వాత అంటే వచ్చే ఏడాది లో వినాయక్ తో సినిమా ను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. రవితేజ వంటి మాస్ హీరో తో యాక్షన్ సినిమాల దర్శకుడు వినాయక్ కి మంచి ఛాన్స్ దక్కింది. మరి ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

## అక్కడ జైలర్ ను క్రాస్ చేసిన "లియో"




స్టార్ హీరో విజయ్ టైటిల్ రోల్ లో నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ లియో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా సూపర్ రెస్పాన్స్ తో దూసుకు పోతుంది. అయితే ఈ సినిమా ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ సాధించి, ప్రాఫిట్స్ లోకి అడుగు పెట్టగా, మరికొన్ని ప్రాంతాల్లో మునుపటి కోలీవుడ్ చిత్రాల రికార్డు లను బ్రేక్ చేస్తోంది. ఈ చిత్రం న్యూజిలాండ్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ యొక్క చివర బ్లాక్ బస్టర్ మూవీ అయిన జైలర్ చిత్రం ను క్రాస్ చేయడం జరిగింది. లియో మూవీ 2,01,148 న్యూజిలాండ్ డాలర్లను వసూలు చేయడం జరిగింది. 3 లక్షల డాలర్ల తో రోబో 2.0 టాప్ లో ఉంది. అయితే ఈ సినిమా ఇంకా లాంగ్ రన్ లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో సంజయ్ దత్, అర్జున్, ప్రియా ఆనంద్, గౌతమ్ మీనన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అనిరుద్ రవి చందర్ ఈ సినిమాకి సంగీతం అందించారు.

## 104 కోట్లతో "భగవంత్ కేసరి"




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం కి విమర్శకుల నుండి ప్రసంశలు వస్తున్నాయి. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది. ఇప్పటి వరకూ వరల్డ్ వైడ్ గా 104 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. ఆరు రోజుల్లోనే ఈ సినిమా 100 కోట్ల రూపాయల క్లబ్ లో చేరడం పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో శ్రీ లీల, అర్జున్ రాంపాల్ లు కీలక పాత్రల్లో నటించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించారు.

## నరకాసుర ట్రైలర్.. దేవుళ్లు రాక్షసులుగా మారితే..




"నువ్వు నిర్మించకున్న ఈ ప్రపంచంలో అంతా నీవాళ్లే. బయట ప్రపంచానికి మాత్రం నువ్వు అనాథవే. కొన్నిసార్లు దేవుళ్ళు కూడా రాక్షసులుగా మారాల్సి వస్తుంది" అనే డైలాగ్స్‌తో తాజాగా 'నరకాసుర' అనే పవర్ ఫుల్ ట్రైలర్ రిలీజైంది. మీ ఆలోచనలే మీ శత్రువులు ట్యాగ్ లైన్. లండన్ బాబు, పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్స్‌గా నటించిన ఈ సినిమా నవంబర్ 3న తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ప్రధానమైన పాత్రలను కవర్ చేస్తూ కట్ చేసిన ఈ ప్రచార చిత్రం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. ఓ అడవికి సమీపంలో ఉండే గ్రామం నేపథ్యంలో ఈ చిత్ర కథ నడుస్తున్నట్లు చూపించారు. ప్రచార చిత్రంలో రక్షిత్ అట్లూరి ఓ వైపు లారీ డ్రైవర్‌గా మరోవైపు శత్రువులను చీల్చి చెండాడే వ్యక్తిగా డబుల్ షేడ్స్‌లో కనిపించారు. యాక్షన్ పరంగా తన నటనతో అదరగొట్టేశారు. ఓ గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు అనుకోని ఆపద రాగా... దాంతో పోరాడాల్సి వస్తుంది. మరి ఇంతకీ ఆ సమస్య ఏంటీ ఎందుకు ఆ గ్రామస్తులపై దాడి జరుగుతుందనేదే తెలియాలంటే తెరపై చూడాల్సిందే. ప్రచార చిత్రంలో ఎమోషన్, లవ్, యాక్షన్ అంశాలను బాగా చూపించారు. సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో పాటు యాక్షన్ సీన్స్ కూడా సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా ఈ చిత్రం కంప్లీట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహించారు. ఇంకా ఈ చిత్రంలో మలయాళ నటి సంగీర్థన విపిన్, సీనియర్ నటుడు నాజర్, శత్రు, శ్రీమాన్ తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. రా అండ్ రస్టిక్‌గా సినిమా ఉండనుంది.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989